
పురాతనమైన సమస్త రోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు, పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :31 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 09 జూన్ 2026 పేజీలు :12 వేల రూ5 /-

## ఖరీఫ్ సాగుకు
# రైతులు సిద్ధం కావాలి

**వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలి**
**అన్నదాతలకు ముఖ్యమంత్రి రేవంత్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్:**వానాకాలం వ్యవసాయానికి శ్రీకారం చుట్టే మృగశిర కార్తె ప్రారంభమవుతున్న ఈ శుభ సందర్భంలో అన్నదాతలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయం పండుగగా, తొలకరి పలకరింపు రైతులు, రైతు కూలీల ఇళ్లల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.వాతావరణ శాఖ, రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచనలను పరిగణలోకి తీసుకుని రైతులు పంటలకు సిద్ధం కావాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వేగంగా వస్తున్న మార్పులు, కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ



ముందస్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రైతాంగాన్ని కోరారు.కొన్ని పరిమితమైన పంటల సాగుపైన దృష్టి సారించడం వల్ల పప్పుధాన్యాలు, వేరుశనగ, పెసలు, మినుములు, నువ్వులు వంటి పంటలను దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి సమస్యలను అధిగమించడంతో పాటు వరుసగా ఒకే పంటను సాగు చేయడం వల్ల నేల సారం తగ్గి తెగుళ్ల సమస్యలు కూడా పెరుగుతున్నాయని, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా పంట మార్పిడి వల్ల నేల సారం పెరగడమే కాకుండా దీర్ఘకాలంలో అధిక దిగుబడులు అందించే పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ మృగశిర కార్తె అన్నదాతలకు శుభారంభం కావాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పుష్కలమైన పంటలు పండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో
# ఎబోలా అలర్ట్..

### స్క్రీనింగ్ కట్టుదిట్టం: మంత్రి దామోదర్

**హైదరాబాద్, జూన్ 8** : ఎబోలాపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నామని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఎబోలాపై శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్, సర్వైలెన్స్ మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై 21 రోజుల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో ఎబోలా అప్రమత్తతపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇద్దరు అనుమానితులకు ఎబోలా నెగిటివ్ వచ్చిందని.. మరోసారి నమూనాల



కోసం పరీక్ష చేశామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో ఐసోలేషన్ సదుపాయాలు సిద్ధం చేశామని వెల్లడించారు. ఎబోలా టెస్టింగ్ కిట్లు అందాయని.. - మిగతా3లో

## ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్జ్
# సెంటర్ ఏర్పాటు చేస్తాం

**: భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జూన్ 8** : అంబేడ్కర్ భవన స్థలంలో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దీనికోసం రూ.110 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి, మంజూరు చేశామని పేర్కొన్నారు. 12 అంతస్తులో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు (సోమవారం) లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ నాలెడ్జ్ సెంటర్ కోసం ప్రభుత్వం రూ. 110 కోట్లు నిధులు కేటాయించిందని.. అందులో ఈరోజు రూ.50 కోట్లు మంజూరు చేశామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్ నిరుపేద విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని చెప్పుకొచ్చారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు పది అంతస్తుల వరకు ఈ భవన నిర్మాణంలో



ఉన్నాయని తెలిపారు. ఈ నాలెడ్జ్ సెంటర్‌లో శిక్షణ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులతో సెమినార్స్ నిర్వహించి విజ్ఞానాన్ని అందరికీ పంచుతామని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో అంబేడ్కర్ నాలెడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. లోయర్ ట్యాంక్ బండ్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌తో పాటు నింబోలి అడ్డలోని ఎస్సీ హాస్టల్ ఆధునీకీకరిస్తున్నామని చెప్పారు. దానికి బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌గా నామకరణం చేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## స్కూళ్ల కుదింపు.. రేవంత్ సర్కార్‌పై
# కవిత తీవ్ర విమర్శలు

**తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత ఫైర్**
**27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణమన్న కవిత**
**ఈ నిర్ణయం పేద, బాలికల విద్యకు గొడ్డలిపెట్టని విమర్శ**
**గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్షించలేదని ఆరోపణ**

రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని టీఆర్ఎస్ చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఈ నిర్ణయం పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉందని ఆమె ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని - మిగతా3లో

## నవభారత నిర్మాణంలో
# బొగ్గు రంగానిదే కీలక పాత్ర

**కిషన్ రెడ్డి**

**కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి**
**రూ. 1.86 లక్షల కోట్ల బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని వెల్లడి**
**తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను ప్రభుత్వమే చెల్లిస్తుందని వ్యాఖ్య**



నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల - మిగతా3లో

## సేమ్ సెంటర్... సేమ్ ప్లేస్...
## ఎటాక్ మోడ్ లో
# గులాబీ దళం




**వరంగల్, జూన్ 8:**వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్లాన్ చేస్తోంది బీఆర్ఎస్. ఆ ఊపులోనే.... అధికార కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు పావులు కదుపుతోంది. అందుకోసం ఎన్నికల ప్రచారంలో హస్తం నేతలు ఇచ్చిన హామీలు, గ్యారంటీలనే అస్త్రాలుగా వాడాలనుకుంటోందట. అసెంబ్లీ ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్ నేతలు రకరకాల డిక్లరేషన్స్ ప్రకటించగా. ఇప్పుడు వాటి అమలు కోసం వత్తిడి చేయడంతో పాటు చేయకుంటే ప్రజల్లోకి వెళ్ళి ఉద్యమ రూపం తీసుకువచ్చేందుకు ప్లానింగ్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే డిక్లరేషన్స్ ప్రకటించిందో ఇప్పుడు అదే ప్రాంతాలకు అక్కడి నుంచే సమరానికి సై అంటోంది గులాబీ దళం. రెండు నెలల క్రితం వరంగల్‌లో రైతు డిక్లరేషన్ సభను అలాగే నిర్వహించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అక్కడే రైతు డిక్లరేషన్‌ను ప్రకటించింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, సీనియర్ నేతలందరూ హాజరైన ఈ సమావేశం బాగా సక్సెస్ - మిగతా3లో

# ఏఐసీసీలో ఎవరెవరికి చోటు...?

**హైదరాబాద్ జూన్ 8:**తెలంగాణ నుంచి ఏఐసీసీలో ఎవరెవరికి చోటు దక్కే అవకాశం ఉంది? ఒకరిద్దరు మంత్రుల్ని కూడా పార్టీ హెడ్క్వార్టర్స్‌కు పంపుతారన్నది నిజమేనా? అసలు మార్పుల విషయమై కాంగ్రెస్ వర్గాల అంచనాలు ఎలా ఉన్నాయి? దేశ వ్యాప్తంగా పార్టీ ప్రక్షాళనకు డిసైడ్ అయ్యింది కాంగ్రెస్ అధిష్టానం. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నాయకుల సేవలు ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ గురించి ప్రస్తుతం పార్టీ వర్గాల్లో రకరకాల ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో భారీ మార్పులు ఉంటాయన్న సంకేతాల



నడుమ తెలంగాణ నాయకుల స్థానం ఎక్కడన్న ఆరాలు మొదలయ్యాయి. రాష్ట్రం నుంచి ఏఐసీసీలో ఎవరికి చోటు దక్కుతుంది..? ఇక్కడి సీనియర్ నాయకుల సేవల్ని అక్కడ వాడుకోవాలని భావిస్తోందా..!? ఇంతకీ... తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఎవరు ఏఐసీసీలోకి వెళ్ళబోతున్నారనే చర్చలు పార్టీ వర్గాల్లో జోరుగా జరుగుతున్నాయి. సాధారణంగా ఏఐసీసీ పోస్టుల భర్తీ విషయంలో అన్ని రాష్ట్రాలకు వాటా దక్కుతుంది. అవసరం, అవకాశాన్ని బట్టి ప్రాధాన్యతలు మాత్రమే మారుతుంటాయి. తెలంగాణ నుంచి చాలామంది - మిగతా3లో

## గ్రేటర్ లో
# టీడీపీ పోటీ...



**హైదరాబాద్, జూన్ 8:**ఎన్నికల్లో టిడిపి పోటీ చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీజేపీని ఉద్దేశించి టిడిపి అక్కడ యాక్టివ్ అయ్యేందుకు అన్ని సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన నేతలంతా ఇప్పుడు చంద్రబాబుకు టచ్ లోకి వస్తున్నట్లు సమాచారం. పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తమ ప్రతిపాదనను చంద్రబాబు ఎదుట పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అయితే మారిన పరిస్థితుల నేపథ్యంలోనే తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారట చంద్రబాబు. ప్రస్తుతం అక్కడ పార్టీకి నాయకత్వం లేదు కానీ.. క్యాడర్ ఇప్పటికీ కొనసాగుతోంది. టిడిపి అభిమానులు కూడా ఎక్కువే. గ్రేటర్ తో పాటు సెటిలర్స్ ఉన్న జిల్లాలు చాలా ఉన్నాయి. అటువంటి చోట్ల మాత్రం టిడిపి పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంటుంది.మొన్న తెలంగాణలో పర్యటనకు వచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. దాదాపు పదివేల కోట్ల రూపాయల నిర్మాణాలకు సంబంధించి హైదరాబాదులో శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారు. చంద్రబాబుతో అయితే గంటల తరబడి చర్చించారు. అయితే దీని వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి నడుస్తోంది మూడు పార్టీలతో. తెలంగాణలో సైతం - మిగతా3లో

## సంపాదకీయం

# ప్రాంతీయ పార్టీలకు ఏమౌతోంది

రాజకీయ పార్టీలు సిద్ధాతాలు ప్రాతిపదికను కాకుండా కేవలం కొన్ని నిర్దిష్ట సమీకరణాల వల్లే ముక్కలవుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రాంతీయ పార్టీలలో అత్యధికం కుటుంబ పార్టీలుగా మారడం వాటి పతనానికి ప్రధాన కారణం. అధినేత తర్వాత ఆ స్థానం వారసులకే దక్కాలనే పట్టుదల, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. మహారాష్ట్రో మహారాష్ట్రలో పవార్, బెంగాల్‌లో, యూపీలో యాదవ్ కుటుంబంలో జరిగిన గొడవలు దీనికి లైవ్ ఎగ్జాంపుల్స్ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు ప్రస్తుత రాజకీయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయనే మరో ఆరోపణ బలంగా ఉంది. అవినీతి కేసుల విచారణలు ఎదుర్కొంటున్న చాలా మంది నాయుకులు, తమ రాజకీయ ఉనికిని , ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పక్షంతో, కేంద్రంలో ఉన్న పార్టీతో కలవడానికో, లేదా సొంత పార్టీని చీల్చడానికో సిద్ధపడుతున్నారు. ఆధునిక రాజకీయంలో భావజాలం అనేదానికి విలువ లేకుండా పోయింది. ఒకప్పుడు బద్ధశత్రువులుగా ఉన్న పార్టీలు కేవలంం అధికారం కోసం జత కట్టడం ఆ తర్వాత ప్రయోజనాలు నెరవేరకపోతే చీలిపోవడం సర్వసాధారణమైపోయింది. విపక్షాలకు కాలం చెల్లిపోలేదు. కానీ వారి పాత పద్ధతులకు మాత్రం కాలం చెల్లింది. వారసత్వ రాజకీయాలు, ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం, కేవలం అధికార పక్షాన్ని తిట్టడమే ఎజెండాగా పెట్టుకవడం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతోంది. విపక్షాలు కేవలం ఎన్నికల పొత్తులపై కాకుండా, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడలి. అప్పుడే మళ్లీ ప్రజల ఆదరణను పొందగలవు. లేదంటే ప్రాంతీయ పార్టీల మనుగడ హిస్టరీగా మారిపోనుంది. ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం ప్రాణం లాంటిది. పాలకుల తప్పిదాలను ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన నిలబడాల్సిన విపక్షాలు నేడు భారత్ రాజకీయాల్లో ఉనికి కోసం పోరాడుతున్నాయి. ఒకప్పుడు ఢిల్లీ పీఠాన్ని శాసించిన శక్తులు, రాష్ట్రాల్లో దశాబ్దాల పాటు ఏక ఛత్రాధిపత్యం వహించిన ప్రాంతీయ పార్టీలు నేడు అంతర్గత కలహాలు, ఫిరాయింపులు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్నాయి. ఢిల్లీ నుంచి దేశం అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. అయితే విపక్షాల ఈ పరిస్థితికి కారణం ఏంటీ? ఇప్పుడు చోటు చేసుకుంటున్న పరిణామాలు పంపిస్తున్న సంకేతాలు ఏంటో చూద్దాం. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు చోటుచేసుకుంది. బుధవారం నాడు తిరుగుబాటు ఎమ్మెల్యేలు తామే అసలైన తృణమూల్ అని స్పీకర్‌కు లేఖ రాశారు. ఎక్కువ మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఉన్నందున పార్టీ అధికారం ఇప్పటికే మమత చేతుల నుంచి జారిపోయింది. తృణమూల్ గుర్తుపై గెలిచిన 80 మందిలో, 60 మంది ఇప్పుడు రెబెల్స్‌గా మారారు. ప్రతిపక్ష నాయకురాలు రీటబ్రత బెనర్జీ విలేకరుల సమావేశంలో, "మేము తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాము" అని అన్నారు. 2022లో మహారాష్ట్రలో ఇలాంటి పరిణామాలు ఎదురయ్యాయి. అప్పటి వరకు శివసేనలో నమ్మిన బంటుగా ఉంటూ వచ్చిన ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేశారు. ఉద్ధవ్ థాకరే శివసేన నుంచి మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు విడిపోయారు. వారి పిటిషన్ ఆధారంగా, ఎన్నికల సంఘం అప్పటి తిరుగుబాటు శిబిరాన్ని నిజమైన శివసేనగా ప్రకటించింది. షిండే నిజమైన శివసేన గుర్తించి 'బాణం, విల్లు' చిహ్నాం లభించింది. బాలాసాహెబ్ థాకరే సృష్టించిన పార్టీ, ఆ పార్టీ చిహ్నాం రెండూ థాకరే కుటుంబం నుంచి జారి పోయాయి. తర్వాత ఎన్సీపీలో చీలక వచ్చింది. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ మెజారిటీ ఎమ్మెల్యేలతో పార్టీని వీడి వేరు కుంపటి పెట్టారు. తమదై నిజమైన ఎన్సీపీ అంటూ ప్రకటించారు. దీంతో శరద్ పవర్ కూడా తన ఒరిజినల్ పార్టీని కోల్పోయారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే సీన్స్ రిపీట్ అవుతున్నాయి. ఢిల్లీలో ఆప్ పరిస్థితి అలానే ఉంది. ఇప్పటికే మెజారిటీ ఎంపీలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. తమకను ఆప్ ఎల్పీని విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. తర్వాత పంజాబ్ వంతు వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఎన్నికలకు మరెంతో కాలం లేనందున అలాంటి పరిస్థితి లేకుండా నేరుగా ఎన్నికల ముందే పార్టీ చీలిపోనుందని అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్ వంటి పార్టీలు తమ ఉనికి కోసం నిరంతరం పోరాడాల్సి వస్తోంది. లోక్‌జనశక్తి లాంటి పార్టీలు ఇప్పటికే కుటుంబ కలహాలతో చీలిపోయాయి. తమిళనాడులో ద్రవిడ రాజకకీయ చరిత్రలో అన్నాడీఎంకేకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ రెండుగా చీలిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి, ఓ పన్నీర్ సెల్వం, శశికళ, టీటీవీ దినకర్ వర్గాలుగా విడిపోయారు. ఇలా విడిపోవడంతో తర్వాత ఎన్నికల్లో డీఎంకే భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఇప్పుడు విజయ్ టీవీకే అధికారం చేపట్టిన తర్వాత ఒరిజినల్ అన్నాడీఎంకే విడిపోతోంది. చాలా మంది ఎమ్మెల్యే తిరుగుబాటుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే కొందరు రాజీనామా చేశారు. మరికొందరు చర్చలు జరుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇరప్పుడు ప్రతిపక్ష హోదా చుట్టూ తిరుగుతున్నాయి. గత ఎన్నికల్లో 175 స్థానాలకు కానూ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇప్పుడు అసెంబ్లీలో తన గొంతు వినిపించడానికి న్యాయపోరాటం చేస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా దక్కాలంటే పతి శాతం సభ్యులు ఉండాలి. అంటే రాష్ట్రంలో 18 సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుందని కూటమి ప్రభుత్వ వాదన. కేవలం 11 సీట్లు ఉన్న జగన్ మోహన్ రెడ్డికి ఆ హోదా కల్పించలేమని స్పీకర్ కార్యాలయం స్పష్టం చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వేరే విపక్షం లేదని ఏకైక విపక్షం తమదే కాబట్టి కచ్చితంగా ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ వైసీపీ పట్టుబడుతోంది. దీనిపై హైకోర్టులో కేసు విచారణ సాగుతోంది. తెలంగాణలో పదేళ్లపాటు తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ నేడు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరేందుకు యత్నించారు.నియోజకవర్గాల అభివృద్ధి కోసమే అని వారు చెబుతున్నా, అది బహిరంగంగా జరుగుతున్న ఫిరాయింపులుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లినప్పటికీ, అసెంబ్లీ స్పీకర్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఆపార్టీకి షాక్ ఇచ్చింది. సాక్ష్యాధారాలు లేవనే కారణంతో అనర్హత పిటిషన్లు కొట్టివేశారు. ఒకప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ఇతర పార్టీలను బలహీన పరిచిన బీఆర్ఎస్ ఇప్పుడు అదే వ్యూహానికి బలైపోతోంది.ఫిరాయింపుల సమయంలోనే కవిత కూడా పార్టీకి షాక్ ఇచ్చింది. తన మాట చెల్లుబాటు కావడం లేదని తనను పట్టించుకోవడం లేదని తిరుగుబాటు జెండా ఎగరేశారు. దీంతో ఆమెపై అనర్హత వేటు పడటంతో టీఆర్ఎస్ పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ వేదిక ద్వారా తన తండ్రి పార్టీ ఓటర్లనే టార్గెట్ చేశారు.

# లద్దాక్ కు పోటెత్తున్న టూరిస్టులు

**శ్రీనగర్ జూన్ 8:**వేసవిలో టూరిస్టు ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడుతున్నాయి. అయితే మన దేశంలో అందమైన కశ్మీర్‌లోని పహల్గాంలో గతేడాది జరిగిన ఘటనలో పర్యాటకులు కాస్త తగ్గారు. కానీ కేంద్రం, ఆర్మీ తీసుకున్న రక్షణ చర్యలతో ఈ వేసవిలో లద్దాక్‌కు పర్యాటకులు పోటెత్తుతున్నారు. ఈ మే నెలలో మొత్తం 72,834 మంది పర్యాటకులు లద్దాక్‌ను సందర్శించారు. గత ఏడాది మే నెలలో 32,927 మంది మాత్రమే వచ్చిన విషయాన్ని పోలిస్తే ఇది 121.2% అద్భుత పెరుగుదల. లద్దాక్ టూరిజం చరిత్రలో ఇది ఒక నిజమైన మైలురాయి. జనవరి నుంచి మే వరకు మొత్తం 1,17,546 మంది సందర్శకులు వచ్చారు. గతేఏడాది అదే కాలంతో పోలిస్తే 43.65% వృద్ధి. ఇందులో దేశీయ పర్యాటకుల సంఖ్య 1,10,585 (45.9% పెరుగుదల), విదేశీయులు 6,961 (15.5% పెరుగుదల). లద్దాక్ ఆర్థిక వ్యవస్థలో టూరిజం ఎంత కీలక పాత్ర పోషిస్తోందో స్పష్టంగా చెప్పే సంకేతాలు.లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఈ వృద్ధిని సమర్థించడమే కాకుండా, టూరిజం రంగానికి స్థానికులకు ఉపాధి కల్పించే ముఖ్యమైన ఇంజిన్‌గా అభివర్ణించారు. ఆయన నాయకత్వంలో గత కొన్ని నెలల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. హోటల్స్, హోమ్‌స్టేలు, టూర్ ఆపరేటర్ల



కోసం ఏకీకృత, సరళీకృత రిజిస్ట్రేషన్ విధానం, టూరిజం యూనిట్లకు "ఇండస్ట్రీ" స్టేటస్ ఇవ్వడం కాంప్లయన్స్ భారం తగ్గించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించాయిఈ సంస్కరణలు స్థానిక యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాయి. హోమ్‌స్టేలు, ట్రాన్స్‌పోర్ట్, హ్యాండిక్రాఫ్ట్, ఫుడ్ అండ్ బెవరేజెస్ రంగాల్లో ఉపాధి పెరిగింది. మెరుగైన రోడ్డు కనెక్టివిటీ, ఎక్కువ విమాన సర్వీసులు, సోషల్ మీడియా ద్వారా లద్దాక్ సౌందర్యం వైరల్ కావడం, పోస్ట్--పాండమిక్ ట్రావెల్ బూమ్ ఈ సీజన్‌ను రికార్డు స్థాయికి తీసుకెళ్లాయి. ప్రత్యేకించి మే నెలలో రోడ్లు తెరవడం, అనుకూల వాతావరణం, పర్వతాలు, సరస్సులు, మఠాలు, అడ్వెంచర్ యాత్రలు కలిపి ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తున్నాయి. ఈ అపూర్వ వృద్ధి ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నప్పటికీ, లద్దాక్ పర్యావరణ సున్నితత్వాన్ని మరచిపోకూడదు. ఇప్పటికే పాపులర్ స్పాటైన పాంగాంగ్ లేక్, నుబ్రా వ్యాలీ, లే--మనాలి హైవేల్లో క్రౌడింగ్, వాస్తే మేనేజ్‌మెంట్, నీటి కొరత, వాహనాల నుంచి వచ్చే కాలుష్యం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. లద్దాక్ ఒక ఫ్రాజైల్ ఎకోసిస్టమ్. ఇక్కడ టూరిజం వృద్ధి చెందాలంటే అది సస్టైనబుల్, రెస్పాన్సిబుల్ టూరిజంగా మాత్రమే ఉండాలి. ప్రభుత్వం, స్థానికులు, టూరిజం స్టేక్‌హోల్డర్లు కలిసి పనిచేసి, క్యాపాసిటీ బిల్డింగ్, ఆఫ్--సీజన్ టూరిజం ప్రోత్సాహం, ఎకో--టూరిజం, వేస్ట్ మేనేజ్‌మెంట్, కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించడం వంటి వ్యూహాలను అమలు చేయాలి.లద్దాక్ టూరిజం ప్రస్తుతం చూస్తున్న ఈ బూమ్ ఒక అపూర్వ అవకాశం. సరైన ప్రణాళిక, స్థానికుల పాల్గొన్నత, పర్యావరణ సంరక్షణతో కూడిన విధానాలతో ఈ వృద్ధిని మరింత స్థిరంగా, అర్థవంతంగా మార్చుకోవాలి. లద్దాక్ కేవలం ఒక టూరిస్ట్ డెస్టినేషన్ కాదు.. ఇది ఒక ప్రత్యేకమైన జీవన విధానం, సంస్కృతి, ప్రకృతి. దానిని కాపాడుకుంటూ అభివృద్ధి చేయడమే నిజమైన విజయం.

# ఇధనాల్ ఆయిల్ వచ్చేసింది...

**హైదరాబాద్, జూన్ 8:** భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇది ఇంధన రంగంలో కీలక మలుపు. కేంద్ర పెట్రోలియం మంత్రి హరదీప్ సింగ్ పురి ఢిల్లీలో ఈ--85 ఇంధనాన్ని అధికారికంగా లాంచ్ చేశారు. ఇందులో 80--85% ఇథనాల్, 14--19% పెట్రోల్ ఉంటాయి. ఢిల్లీలో దీని ధరూ.82.12గా నిర్ణయించారు. సాధారణ పెట్రోల్ ధరకన్నా రూ.20 తక్కువకే ఈ--85 ఇంధనం అందుబాటులోకి వచ్చింది.ఈ--20ను షెడ్యూల్ కంటే ముందే సాధించిన భారత్, ఇప్పుడు ఉన్నత స్థాయి ఇథనాల్ బ్లెండింగ్ దిశగా ధైర్యవంతమైన అడుగు వేసింది.ఈ--85 అనేది ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికిల్స్ కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఇంధనం. సాధారణ కార్లు, బైకులు దీన్ని ఉపయోగించలేవు. ఇంజన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు మాత్రమే ఈ--85ను సమర్థవంతంగా ఉపయోగించగలవు. ప్రస్తుతం హీరో మోటోకార్ప్ (స్ప్లెండర్ ఫ్లెక్స్ ఫ్యూయల్, ఏఉ డీలక్స్), సుజుకి గిక్సర్ ఎస్ఎఫ్ 250 వంటి కొన్ని మోడల్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మారుతి సుజుకి వాగన్‌ఆర్ ఫ్లెక్స్ ఫ్యూయల్ వెర్షన్‌ను త్వరలో మార్కెట్‌లోకి తీసుకురావాలని యోచిస్తోంది.ఈ--85 ధర తగ్గడం వినియోగదారులకు తక్షణ ప్రయోజనం. కానీ నిజమైన లాభం దేశ స్థాయిలో ఉంది. ఈ--20 పాలసీ ద్వారా ఇప్పటికే రూ.1.84 లక్షల కోట్ల విదేశీ మారక నిల్వలు ఆదా అయ్యాయని మంత్రి పురి తెలిపారు. ఈ--85 విస్తరణతో ఈ సేవింగ్స్ ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉంది. ఇథనాల్ దేశీయంగా ఉత్పత్తి అవుతుంది కాబట్టి క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గుతాయి, డాలర్ ఖర్చు తగ్గుతుంది. రైతులకు అదనపు ఆదాయం (పంచదార, మొక్కజొన్న, 2ఎ ఇథనాల్ ద్వారా వ్యవసాయ వ్యర్థాలు) వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి లభిస్తుంది.ఈ--85 సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే 50--60% తక్కువ కార్బన్ ఎమిషన్లను విడుదల చేస్తుంది. వాయు కాలుష్యం తగ్గడం, ఆరోగ్య సమస్యలు తగ్గడం దీర్ఘకాలిక లాభాలు. వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే రోజే ఈ -- 85ను లాంచ్ చేయడం యాదృచ్ఛికం కాదు. ఇది సవాలుతో కూడిన మార్గం. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలు ఇంకా చాలా తక్కువప్రస్తుతం ఢిల్లీ--ఎన్‌సీఆర్, ముంబై, పూణే, నాగ్‌పూర్‌లో మాత్రమే 50 పెట్రోల్ బంకుల్లో అందుబాటులో ఉంది. 2026 చివరి నాటికి 500 స్టేషన్లు, 2027 నాటికి 5,000 స్టేషన్లు అన్నది లక్ష్యం.ఇంజన్ పనితీరు, మైలేజ్, శీతాకాలంలో కోల్డ్ స్టార్ట్ సమస్యలు కూడా పరిశీలించాల్సి ఉంది.ఈ--85 లాంచ్ భారత్‌ను ఇంధన



దిగుమతి భారం నుంచి విముక్తి కగిలిస్తుంది. ఇది రైతు, పర్యావరణం, ఆర్థిక స్వావలంబన, శక్తి భద్రత నాలుగు లక్ష్యాలను ఏకకాలంలో సాధించే అవకాశం ఇస్తోంది. ఇది విజయవంతం కావాలంటే కేవలం లాంచ్ చేయడం సరిపోదు. ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల ఉత్పత్తిని వేగవంతం చేయడం, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను త్వరగా విస్తరించడం, వినియోగదారుల్లో అవగాహన కల్పించడం ఇవన్నీ ఒకేసారి జరగాలి.

# ట్రబుల్ షూటర్ కు వరుస ట్రబుల్స్

**బెంగళూరు, జూన్ 8:**కాంగ్రెస్ పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరు పొందారు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్. ఆర్థికంగా బలవంతుడు. ఆలోచనలో ఉన్నత వంతుడు. పైగా అనేక సంక్షోభాలలో పార్టీని గట్టెక్కించాడు. పైగా సోనియాగాంధీకి అత్యంత నమ్మకమైన వ్యక్తి. అందువల్లే అంతటి సిద్ధరామయ్యను కూడా పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ డీకే శివకుమార్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేసింది.శివకుమార్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు అంతా కూడా సానుకూలంగా ఉంటుందని.. మంత్రులు.. మిగతా ఎమ్మెల్యేలు మొత్తం సహకరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన సీఎం పీఠాన్ని అధిష్టించిన ఒక్కరోజు వ్యవధిలోనే కష్టాలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన వరుసగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే తన కోరుకున్న శాఖ రాలేదని రామలింగారెడ్డి పదవికి రాజీనామా చేశారు. తన కోరుకున్న శాఖ ఇవ్వలేదని మరో మంత్రి మునియప్ప నిరసన తెలిపారు. తనకు చెప్పకుండా అధికారులను మార్చారని ఇంధన మంత్రి జార్జ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు.. పీసీసీ పగ్గాలు తనకు అప్పగించలేదని మరొక మంత్రి సతీష్ అలక పాన్పు




ఎక్కారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరాజయాన్ని చవిచూసింది. తమిళనాడులో ఐదు స్థానాలు గెలుచుకున్నప్పటికీ.. విజయ్ పార్టీకి అవసరం కాబట్టి కాంగ్రెస్ పరువు కాస్త నిలబడింది. మిగతా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ దారుణమైన ఫలితాలను చవిచూసింది. ఒకరకంగా చెప్పాలంటే జాతీయ పార్టీ ప్రాంతీయ పార్టీ కంటే హీనంగా మారిపోతుంది. ఒకప్పుడు దేశ రాజకీయాలను మొత్తం శాసించిన హస్తం పార్టీ ఇప్పుడు ఇలా మారిపోవడం కార్యకర్తలకు మింగుడు పడడం లేదు.దక్షిణ భారత దేశంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక అత్యంత కీలకమైనది. ఈ రాష్ట్రం మీద బిజెపి అధినాయకత్వం ఫోకస్ చేసింది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలిచి అధికారాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తోంది. వాస్తవానికి బిజెపికి దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఇక్కడ రాజకీయాలు చేయాల్సి ఉండేది. కానీ సిద్ధరామయ్య.. డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు వల్ల కాంగ్రెస్ పార్టీ ఇక్కడ తీవ్రమైన ఇబ్బందులు పడుతోంది.అనేక రకాల చర్చల తర్వాత శివకుమార్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చినప్పటికీ మంత్రులు బహిరంగం గానే తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం.. రాజీనామా చేయడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఘోరంగా మారుతుంది. అంతటి ట్రబుల్ షూటర్ డీకే కూడా తలనొప్పితో బాధపడుతున్నాడు అంటే కర్ణాటకలో రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# డిజిటల్ తో పాటు క్యాష్ ట్రాన్సక్షన్స్...

పెద్ద నోట్ల రద్దు తర్వాత దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అయితే చాలామంది ఆర్థికవేత్తలు డిజిటల్ చెల్లింపుల వల్ల నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయని.. మామూలు టీ షాప్ నుంచి కార్పొరేట్ హోటల్ వరకు అన్నింట్లోనూ డిజిటల్ విధానంలో చెల్లింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ డిజిటల్ యుగంలో కూడా పాత పరిస్థితే ఉంది. చదువుతుంటే ఆశ్చర్యంగా ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇదే విధంగా ఉంది.ఇప్పటి కాలంలో డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. అలాగని నగదు చెల్లింపులు తగ్గుముఖం పట్టలేదు. దేశంలో చలామణి అవుతున్న నగదు లెక్కలు ఇదే విషయాన్ని తేడా తెలియచేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 10 సంవత్సరాల కాలంలో ఇది మూడు రెట్లు పెరిగింది. 2017 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా నగదు చలామణి 13 లక్షల కోట్లు ఉండేది.. 2026 ఆర్థిక సంవత్సరానికి అదేకంగా 41 లక్షల కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో ఏటీఎం నెట్వర్క్ మాత్రం దారుణంగా పడిపోయింది. 2023లో 2.19 లక్షలకు పైగా ఏటీఎం యంత్రాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 2.09 లక్షలకు పడిపోయింది. నగదు ఉపసంహరణలు కూడా 32.6 లక్షల కోట్ల నుంచి 28.6 లక్షల కోట్లకు పడిపోయాయి.ఏటీఎంల సంఖ్య పడిపోవడంతో నగదును ఉపసంహరించుకోవడానికి చాలామంది ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుంచి ఏటీఎంలోకి వచ్చే నగదు పడిపోయిందని తెలుస్తోంది.. మార్చి, ఏప్రిల్ నెలల్లో.. మన దేశ వ్యాప్తంగా ఏటీఎంలో స్టోర్ చేసేందుకు 94 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. మార్చి నెలలో 61 వేల కోట్లు.. ఏప్రిల్ నెలలో 54 వేల కోట్లు మాత్రమే సమకూర్చారు. ఇక కేంద్రీకృత బ్యాంకు నివేదిక ప్రకారం గడిచిన నెల 22 నాటికి దేశంలో మొత్తం 42.54 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉందని తెలుస్తోంది. ఇక ఏటీఎం లావాదేవీలు గత ఏడాదితో పోల్చి చూస్తే 10.4% తగ్గింది.ప్రజలు డిజిటల్ చెల్లింపుల వైపు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం విచిత్రంగా ఉంది. డిజిటల్ తో పాటు నగదు లావాదేవీలు కూడా ప్రజలు నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాష్ స్పెక్యులేషన్ కూడా విపరీతంగా ఉంది. అయితే వచ్చే రోజుల్లో ఇది తగ్గే అవకాశం ఉంటుందా.. పెరుగుతుందా.. అనే విషయాలను ఇప్పుడే చెప్పలేమని ఆర్థిక నిపుణులు అంటున్నారు.రతదేశంలో ప్రస్తుతం నగదు వ్యవహారాలకంటే డిజిటల్ చెల్లింపులే ఎక్కువగా మారాయి. కిరాణం షాపు నుంచి పెద్ద పెద్ద చెల్లింపులు ఆన్ లైన్ లోనే జరుగుతున్నాయి. అయితే డిజిటల్ చెల్లింపులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, నగదు వినియోగం మాత్రం తగ్గడం లేదని కొన్ని నివేదికలను బట్టి తెలుస్తోంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. గత పదేళ్లలో చలామణిలో ఉన్న నగదు విలువ దాదాపు మూడు రెట్లు పెరిగింది. దీంతో దేశ ఆర్థిక వ్యవస్థలో నగదుకు ఎంత ప్రాధాన్యం ఉందో తెలుస్తోంది. ఆర్ బీఐ లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చలామణిలో ఉన్న నగదు విలువ సుమారు రూ. 13 లక్షల కోట్లు. అయితే 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది రూ. 41 లక్షల కోట్లకు చేరింది. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతులు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ నగదు అవసరం తగ్గకపోవడం విశేషం.ఒకవైపు నగదు చలామణి పెరుగుతుండగా.. మరోవైపు ఎటీఎం నెట్‌వర్క్ క్రమంగా తగ్గుతోంది. 2023లో దేశవ్యాప్తంగా 2.19 లక్షలకు పైగా ఎటీఎంలు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య సుమారు 2.09 లక్షలకు పడిపోయింది. బ్యాంకులు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, డిజిటల్ లావాదేవీలపై ఎక్కువ దృష్టి పెట్టడం వంటి కారణాలు దీనికి ప్రధానంగా చెప్పబడుతున్నాయి. ఇదే సమయంలో ఎటీఎంల ద్వారా నగదు ఉపసంహరణలు కూడా క్రమంగా తగ్గుతున్నాయి. 2023లో ఎటీఎంల నుంచి సుమారు ?32.6 లక్షల కోట్ల నగదు ఉపసంహరించగా, ప్రస్తుతం అది ?28.6 లక్షల కోట్లకు తగ్గింది. అంటే ప్రజలు నగదును పూర్తిగా వదిలేయకపోయినా, అవసరమైనప్పుడు మాత్రమే తీసుకుంటూ రోజువారీ లావాదేవీలకు డిజిటల్ పద్ధతులను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థమవుతోంది.యూపీఐ విప్లవం భారత ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పును తీసుకొచ్చింది. చిన్న టీ దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు క్యూ ఆర్ కోడ్ చెల్లింపులు సాధారణమయ్యాయి. దీంతో చిన్న మొత్తాల కోసం లకు వెళ్లాల్సిన అవసరం తగ్గిపోయింది. ఫలితంగా ఎటీఎలల వినియోగం తగ్గినా, అత్యవసర పరిస్థితులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపార లావాదేవీల కోసం నగదు డిమాండ్ మాత్రం కొనసాగుతోంది.

## బత్తిని చేప ప్రసాదం.. 176 ఏళ్ల నమ్మకం..

# ఆస్తమా రోగుల ఆశ!

**నేటి నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని చేప ప్రసాదం పంపిణీ**

**ఆస్తమా, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందించే 176 ఏళ్ల సంప్రదాయం**

**శాస్త్రీయతపై భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ తరలివస్తున్న లక్షలాది మంది**

**ప్రభుత్వం ఆధ్వర్యంలో పటిష్ఠ భద్రత, ప్రత్యేక బస్సులతో భారీ ఏర్పాట్లు**



ప్రతి ఏటా మృగశిర కార్తె సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే బత్తిని చేప ప్రసాదం పంపిణీకి హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సర్వసన్నద్ధమైంది. ఉబ్బసం, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారికి దివ్యౌషధంగా భావించే ఈ ప్రసాదం పంపిణీ కార్యక్రమం, ఇవాళ (సోమవారం) రాత్రి 9 గంటలకు ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి వరకు 24 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. ఈ ప్రసాదం స్వీకరించేందుకు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఇప్పటికే వేలాది మంది నగరానికి చేరుకోవడంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసరాలు జనసంద్రంగా మారాయి.

**176 ఏళ్ల ఘన చరిత్ర**

బత్తిని చేప ప్రసాదానికి 176 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. నిజాం పాలన కాలంలో బత్తిని వీరన్న గౌడ్‌కు ఒక సాధువు ఈ రహస్య వనమూలికా మిశ్రమాన్ని అందించారని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారని చారిత్రక కథనం. అప్పటి నుంచి ఐదు తరాలుగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని ఒక బాధ్యతగా కొనసాగిస్తున్నారు. మొదట్లో పాతబస్తీలోని వారి నివాసంలోనే చిన్నగా ప్రారంభమైన ఈ పంపిణీ, కాలక్రమేణా ప్రజల తాకిడి లక్షల్లోకి చేరడంతో ప్రభుత్వ సహకారంతో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు మారింది.

**ప్రసాదం స్వీకరణ విధానం**


ఈ ప్రసాదాన్ని ప్రత్యేకమైన పద్ధతిలో అందిస్తారు. కొరమీను చేప పిల్ల నోటిలో పసుపు రంగులో ఉండే వనమూలికల ముద్దను ఉంచి, దానిని వ్యాధిగ్రస్తులతో సజీవంగా మింగిస్తారు. ఈ చేప గొంతులోంచి జారుకుంటూ వెళ్లేటప్పుడు తన సహజ కదలికలతో శ్వాసనాళాల్లో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుందని, ఆ తర్వాత మూలికల ప్రభావంతో ఉపశమనం లభిస్తుందని నిర్వాహకులు, దీనిని స్వీకరించిన వారు బలంగా నమ్ముతారు. శాకాహారుల కోసం ఇదే మూలికా మిశ్రమాన్ని బెల్లంలో కలిపి అందిస్తారు. వరుసగా మూడేళ్లపాటు ఈ ప్రసాదం తీసుకుంటే ఉబ్బసం వ్యాధి పూర్తిగా నయమవుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు.

**విశ్వాసం వర్సెస్ విజ్ఞానం**

అయితే, ఈ చేప ప్రసాదంపై శాస్త్రీయ వర్గాల నుంచి ఎన్నో ఏళ్లుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జన విజ్ఞాన వేదిక వంటి హేతువాద సంఘాలు దీని శాస్త్రీయతను ప్రశ్నిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించాయి. దీనికి ఎలాంటి క్లినికల్ ఆధారాలు లేనందున దీనిని 'మందు'గా కాకుండా 'ప్రసాదం'గా మాత్రమే పిలవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం ప్రసాదంలోని మూలికలను ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో ఎలాంటి హానికరమైన రసాయనాలు, స్టెరాయిడ్లు లేవని, కేవలం పసుపు, ఇంగువ వంటి సహజ పదార్థాలే ఉన్నట్లు తేలింది. శాస్త్ర విజ్ఞానం దీనిని కేవలం నమ్మకంగానే చూస్తున్నప్పటికీ, ఏటా లక్షలాది మంది కేవలం తమ అనుభవాలు, విశ్వాసంతోనే ఇక్కడికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంపిణీ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సౌకర్యం, భద్రతా సిబ్బంది, వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతోంది.

## రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం..

# డిప్యూటీ కలెక్టర్‌పై సస్పెన్షన్ వేటు




**హైదరాబాద్, జూన్ 8:** తెలంగాణ రెవెన్యూ శాఖలో భూ దందా కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. హౌసింగ్ బోర్డు భూముల పరిశీలన సమయంలో రాము నాయక్ చేసిన భారీ అక్రమాలు బయటపడ్డాయి. బహిరంగ మార్కెట్‌లో గజం రూ.2 లక్షలకు పైగా విలువ చేసే హైకోర్టు 5-6 గేట్ల మధ్య ఉన్న తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన 33.53 చదరపు గజాల స్థలాన్ని రాము నాయక్ 2018 ఫిబ్రవరి 17న అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు అధికారులు తేల్చారు.

**ఇందిరమ్మ ఇండ్ల స్థలాల్లోనూ అక్రమాలు**

ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలనలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను కాజేయడంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ దందాలకు పాల్పడిన అధికారులపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ ఆస్తులను దోచుకునేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాము నాయిక్‌పై 2016 నుంచే వివిధ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగర్ కాలనీ భూ వ్యవహారాలు, తుల్జాగూడ, లక్ష్మీగూడ, మహబూబ్‌గంజ్ ప్రాంతాల్లోని భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై అధికారులు విచారణను ముమ్మరం చేశారు. సబ్ రిజిస్ట్రార్ల పాత్రపై కూడా దర్యాప్తు జరుగుతోంది. అక్రమ సేల్ డీడ్‌లను రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూ దందాలకు సహకరించిన ఓ సూపరింటెండెంట్‌ను రెవెన్యూ శాఖ డిస్మిస్ చేసింది. మరో సూపరింటెండెంట్ బోనా నాయక్‌పై సస్పెన్షన్ వేటు పడింది. భూకబ్జాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టగా.. తీగ లాగితే డొంక కదిలినట్లు భూ దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

# సిద్ధిపేట రైల్వే స్టేషన్ పనులు పూర్తి




**మెదక్ జూన్ 8:** తెలంగాణలో మరో రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసుకుని.. ప్రారంభోత్సవానికి రెడీ అయింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి రైలు స్టేషన్ పనులు దాదాపు పూర్తి అయినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రాజీవ్ రహదారికి పక్కనే, కొమురవెల్లి మల్లన్న ఆలయానికి దగ్గర్లో ఉండే ఈ రైల్వే స్టేషన్ అందుబాటులోకి వస్తే.. ఆ పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణం, కొత్త రైలు మార్గాలు, పాత రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేస్తోంది. దీంతో తెలంగాణలో ఇప్పటికే పలు కొత్త రైల్వే స్టేషన్ల నిర్మాణాలు పూర్తై అందుబాటులోకి రాగా.. మరికొన్నింటి నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. ఇక కొన్ని రైల్వే స్టేషన్‌లకు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణలో ప్రముఖ దేవస్థానమైన కొమురవెల్లి మల్లన్న ఆలయానికి అతి దగ్గర్లో కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతోంది. అయితే కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని.. త్వరలోనే భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.కొమురవెల్లి మల్లన్న స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు.. లకుడారం - దుద్దెడ మధ్య రైల్వే శాఖ కొమురవెల్లి హాల్ట్ రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తోంది. ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు 99 శాతం పూర్తి అయ్యాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం ఒక ట్వీట్ చేశారు. ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి 2024 ఫిబ్రవరిలో శంకుస్థాపన చేయగా.. రూ. 5.63 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును అత్యంత వేగంగా నిర్మించారు.ఇక రైల్వే ప్రయాణికుల కోసం ఈ కొమురవెల్లి స్టేషన్‌లో పలు అత్యాధునిక వసతులను కల్పించారు. 450 మీటర్ల పొడవైన హై లెవల్ ప్లాట్‌ఫారమ్.. 5 షెల్టర్లు, విశాలమైన వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్లు, తాగునీటి వసతి.. మహిళలు, పురుషులు, దివ్యాంగులకు స్పెషల్ మరుగుదొడ్లను నిర్మించారు. ఈ రైల్వే స్టేషన్‌కు మెరుగైన అప్రోచ్ రోడ్లు, విశాలమైన పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కొమురవెల్లి రైల్వే స్టేషన్ ఆర్కిటెక్చరల్ ఎలివేషన్, మల్లన్న స్వామి, స్థానిక ప్రకృతి అందాలను ప్రతిబింబించే చిత్రాలను రూపొందించారు.ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణంతో భక్తులు మల్లన్న దేవాలయానికి సులభంగా, నేరుగా చేరుకునే అవకాశం కలగనుంది. రాజీవ్ రహదారికి (ఎస్‌హెచ్-1) సమీపంలో ఈ రైల్వే స్టేషన్ ఉండటం వల్ల ప్రయాణం మరింత సజావుగా సాగుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో రూపుదిద్దుకున్న ఈ కొమురవెల్లి రైల్వే స్టేషన్ ద్వారా తెలంగాణలో ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడటమే కాకుండా.. ఆధ్యాత్మిక పర్యాటకానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం లభిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రేటర్ లో టీడీపీ పోటీ...

- మొదటి పేజీ తరువాయి

మూడు పార్టీలు ఏకతాటి పైకి వస్తే బాగుంటుంది అనే అభిప్రాయం ఉంది. అయితే గతంలో మాదిరిగా ప్రత్యేక రాష్ట్ర భావన లేదు. ఇప్పుడు అంతా అభివృద్ధి అజెండాగా సాగుతోంది తెలంగాణ రాజకీయం. తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేసేందుకు ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దల ఆదేశాలతో గ్రేటర్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య పొత్తు ఉండబోతుందనేది ఒక అంచనాతెలుగుదేశం పార్టీకి తెలంగాణలో బలమైన కేడర్ ఉంది. ఎందుకంటే ఆ పార్టీ పుట్టింది తెలంగాణలో. ఎన్టీఆర్ బలమైన పునాదులు ఏర్పాటు చేశారు. అవి తెలంగాణలో ఎక్కువగా నాటుకున్నాయి కూడా. మధ్యలో ప్రత్యేక రాష్ట్రం వాదంతో తెలుగుదేశం కాస్త ఇబ్బంది పడింది. ప్రతి దానికి చంద్రబాబు బూచి ని చూపించి రాజకీయం చేశారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరకాలం దాటుతున్న క్రమంలో క్రమేపి ప్రాంతీయ వాదం బలహీనపడుతోంది. అభివృద్ధి మంత్రం పతాక స్థాయికి చేరుకుంటుంది. అందుకే ఏపీ మాదిరిగా తెలంగాణలో సైతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి నడుస్తాయన్న ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో ప్రస్తుతం అన్ని పార్టీల్లో ఉన్న నాయకులు ఎక్కువగా టిడిపి నుంచి వెళ్లిన వారి. గులాబీ పార్టీలో అయితే ఆ పార్టీ బాస్ కెసిఆర్ నుంచి దిగువ స్థాయి కేడర్ వరకు అంతా టిడిపి దే. కాంగ్రెస్ పార్టీలో కూడా మెజారిటీ నాయకత్వం టిడిపి నుంచి వెళ్ళింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ పరిస్థితి బాగా లేకపోవడంతో.. ఆ పార్టీలో ఉన్న పూర్వపు టిడిపి నేతలు అంతా పూర్వాశ్రమం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారట. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని యాక్టివ్ చేస్తే చేరేందుకు సిద్ధమవుతున్నారట. ఇప్పటికే చంద్రబాబుకు చాలామంది టచ్లోకి వచ్చారట. సరైన సమయం చూసి చెబుతానని బాబు చెప్పారట. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజం ఎంత ఉందో

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎబోలా అలర్ట్..

- మొదటి పేజీ తరువాయి

పరీక్షలు ప్రారంభించినట్లు సీసీఎంబీ అధికారులు తెలిపారు. తప్పుడు చిరునామాలు ఇచ్చే ప్రయాణికులపై కేసులు నమోదు చేస్తామని మంత్రి దామోదర్ హెచ్చరించారు. ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని అధికారులను.. మంత్రి ఆదేశించారు. ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి భాషా సిబ్బందిని విమానాశ్రయంలో ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ కోసం ఆరోగ్యం -- పోలీసు -- ఎయిర్‌పోర్ట్ శాఖలు సమన్వయం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎబోలా నివారణకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందొద్దని.. అపోహలు నమ్మొద్దని చెప్పారు. కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాలతో తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర

- మొదటి పేజీ తరువాయి

కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో బొగ్గు రంగాన్ని అవినీతి రహితంగా మార్చామని... ప్రస్తుతం దేశంలో బొగ్గు నిల్వలు రికార్డు స్థాయిలో 189 మిలియన్ టన్నులకు చేరుకున్నాయని తెలిపారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రస్తుతం 'అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్' (బొగ్గు వాయువుగా మార్చే ప్రక్రియ) పై చురుగ్గా అధ్యయనం చేస్తోందని మంత్రి వెల్లడించారు. దీనిపై ప్రైవేట్ కంపెనీలతో జూన్ 11న ఒక కీలక సమావేశం జరగనుందని, 2028 నాటికి అన్ని బొగ్గు బ్లాకులను మూసివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. అలాగే క్రిటికల్ మినరల్స్ మిషన్ కింద రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని.. ప్రస్తుతం భారతదేశం 24 రకాల కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటోందని, ఇందులో భాగంగానే అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్ బ్లాకులను ప్రభుత్వం దక్కించుకుందని వివరించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే.. సింగరేణి కార్మికులు చెల్లించాల్సిన ఆదాయపు పన్నును ప్రభుత్వమే స్వయంగా చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో పార్టీ రాజకీయ ఉనికిని బలోపేతం చేయడంతో పాటు.. అభివృద్ధి, సంక్షేమ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా కేంద్రమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

## స్కూళ్ల కుదింపు.. రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 27,000 ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుండగా, 12,000 ప్రైవేట్ స్కూళ్లలో 35 లక్షల మంది చదువుతున్నారని ఆయన గణాంకాలను వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు ఒకేచోట విద్య, ఉచిత రవాణా, భోజన వసతులతో కూడిన 'సమీకృత పాఠశాలలను' ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలల హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వాటిపై ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలతో రాష్ట్ర విద్యా రంగంపై చర్చ మరోసారి తీవ్రస్థాయికి చేరింది. కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## ఏఐసీసీలో ఎవరెవరికి చోటు..?

మొదటి పేజీ తరువాయి

నాయకులు ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శులుగా బాధ్యతల్లో ఉన్నారు.మంత్రి శ్రీధర్ బాబు, మధుయాష్కీ.. చిన్నారెడ్డి..వంశీ...సంపత్ లాంటి వాళ్ళు ఆ పదవుల్లో ఇంకా కొనసాగుతున్నారు. ఈసారి ఏఐసీసీలో అధికార ప్రతినిధులు.. మరి కొన్ని పదవుల్లో కూడా తెలంగాణకి ప్రాధాన్యత దక్కే అవకాశం లేకపోలేదు. అయితే...దానికి అనుబంధంగా మరో ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతోంది. రాష్ట్రంలో క్యాబినెట్ విస్తరణ గనుక జరిగితే ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తారన్న ప్రచారం ఉంది. అందులోనూ కీలకంగా ఉండే వాళ్లనే బయటికి పంపుతారన్న ప్రచారంతోఒకవేళ అదే జరిగితే వాళ్లని ఎలా సంతృప్తి పరుస్తారన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేబినెట్ నుండి తప్పించే పరిస్థితే ఉంటేసదరు నేతల్ని ఏఐసీసీలోకి తీసుకుని పొరుగు రాష్ట్రాలకు పార్టీ ఇన్ఛార్జ్‌లుగా పంపవచ్చని తెలుస్తోంది. పార్టీలో కీలకంగా క్రియాశీలకంగా పని చేసిన వాళ్ళేగనక ఆ లిస్ట్‌లో ఉంటే ఏఐసీసీలోకి తీసుకోవాలన్న ఆలోచన కూడా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. మంత్రులను పక్కనబెడితే పార్టీ కోసం పని చేస్తున్న వారిలో మరికొందరిని అధిష్టానం హెడ్ క్వార్టర్స్‌లోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ఎఐసిసిలో ఉన్న వాళ్లను కంటిన్యూ చేస్తారా..? లేదంటే కొత్త వారిని కూడా తీసుకుంటారా అనేది ... వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది

## సేమ్ సెంటర్... సేమ్ ప్లేస్... ఎటాక్ మోడ్ లో గులాబీ దళం

మొదటి పేజీ తరువాయి

అయిందనట్టు బీఆర్ఎస్ భావిస్తోంది. అయితే అదే ఊపుతో నెలకో సభ పెట్టి...దూకుడుగా ముందుకు వెళ్ళాలని అనుకున్నా... ఆ పని జరగలేదు. ఊపు వచ్చాక ఒక్కసారిగా పార్టీ పెద్దలు ఎందుకు ఆగారో అర్ధంగాక కింది స్థాయిలో బుర్ర గోక్కుంటున్నారు. రైతుల తర్వాత వెంటనే కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ మీద పోరాటం చేయాలని భావించింది బీఆర్ఎస్. ఈ నెలలో ఆ సభ నిర్వహిస్తారని మొదట చెప్పినా.... ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. అలా ఎందుకంటే... ప్లానింగ్ మారింది, డిఫరెంట్‌గా ఉండబోతోందన్నది పార్టీ వర్గాల ఆన్సర్. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి తమ దగ్గర ఉన్న ప్రధాన ఆయుధం వారిచ్చిన హామీలు, గ్యారంటీలే అన్నది బీఆర్ఎస్ భావన. వాటిని అమలు చేయలేదని నిరూపించడమే తమకు ప్రధానం అంటున్నారు గులాబీ సీనియర్స్. అలాంటి ఆయుధాన్ని వెంట వెంటనే వాడేస్తే... ఎన్నికల నాటికి వాడకం కోసం ఏమీ మిగలవని, అధికార కాంగ్రెస్‌పై పోరాటానికి వీటిని పద్ధతిగా వాడాలని డిసైడయ్యారట.మొత్తాన్ని ఒకేసారి ఉపయోగించకుండా... మెల్లిగా, టైం చూసి ఒక్కొక్క అస్త్రాన్ని బయటికి తీసి ప్రభుత్వం మీద ప్రయోగించాలనుకుంటున్నట్టు సమాచారం.యూత్ డిక్లరేషన్‌పై పోరాటాన్ని వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. ఒక డిక్లరేషన్‌పై పోరాట సభకు, మరో దానికి మధ్య కనీసం ఆరు నెలల గ్యాప్ ఉంటే బాగుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారట. అందుకోసమే రైతు డిక్లరేషన్ పై పోరాటం సక్సెస్ అయిన ఈ సమయంలో వచ్చే ఐదారు నెలలు దాని గురించే మాట్లాడుకునేలా చేసి అదే అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లాలని.. తర్వాత యూత్ డిక్లరేషన్, దాని తర్వాత బీసీ డిక్లరేషన్ లాంటి అంశాలను తీసుకోవాలనుకుంటున్నట్టు సమాచారం. ముందు ఒక కార్యక్రమం చేసి... ఆ హీట్ తగ్గకుండా జాగ్రత్తపడుతూ... అది కాస్త తగ్గుతుందనుకున్నప్పుడు మరో అస్త్రాన్ని బయటికి తీసి ఆ టెంపోని అలాగే మెయిన్‌టెయిన్ చేయాలనుకుంటున్నట్టు సమాచారం. ప్రతిపక్ష పార్టీగా.... ప్రభుత్వం మీద పోరాటానికి కలిసి వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోకూడదన్నది బీఆర్ఎస్ భావన. ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నందున ఆరు నెలలకో పెద్ద బహిరంగ సభ పెట్టి డిక్లరేషన్స్ మీద పోరాటాలకు సిద్ధమవుతోంది కారు పార్టీ. దాన్ని అలా కొనసాగిస్తే... ఎన్నికల నాటికి బాగా ఉపయోగపడుతుందని లెక్కలేస్తున్నారు.

వార్తాతరంగాలు
మంగళవారం 09 జూన్ 2026

# 10 శాతం పెరగనున్న మద్యం ధరలు..



**హైదరాబాద్, జూన్ 8:**తెలంగాణలోని మందుబాబులకు నిజంగా ఇది చేదువార్తే. రాష్ట్రంలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ధరల సవరణపై ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల దృష్ట్యా మద్యం ధరలను కనీసం 10 శాతం పెంచాలని కంపెనీలు డిమాండ్ చేస్తుండగా.. ధరలు పెంచితే పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ నుంచి సరిహద్దుల ద్వారా అక్రమ మద్యం రవాణా పెరిగే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. సునీల్ కిషోర్ జైస్వాల్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ సంప్రదింపులు జరుపుతోంది.తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మద్యం ధరల సవరణపై అధ్యయనం చేయడానికి రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. సునీల్ కిషోర్ జైస్వాల్ అధ్యక్షతన ఏర్పాటైన త్రిసభ్య కమిటీ బుధవారం నుండి మూడు రోజుల సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించింది. ఈ కమిటీలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, చార్టర్డ్ అకౌంటెంట్ నవీన్ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. మద్యం కొనుగోలు ధరల పెంపు నిర్ణయం ఇప్పుడు ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖకు పెద్ద సవాల్‌గా మారింది. ఒకవైపు మద్యం కంపెనీల నుంచి వస్తున్న ధరల పెంపు ఒత్తిడి, మరోవైపు ధరలు పెంచితే పొరుగు రాష్ట్రం నుండి ముంచుకొచ్చే అక్రమ మద్యం స్మగ్లింగ్ ముప్పు.. ఈ రెండింటి మధ్య సమతుల్యతను సాధించేందుకు ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది. విచారణలో మద్యం తయారీ కంపెనీల ప్రతినిధులు కమిటీ ముందు హాజరై తమ నివేదికలను సమర్పించారు. మద్యం తయారీకి అవసరమయ్యే ముడిసరుకులు, ప్యాకేజింగ్ మెటీరియల్స్, రవాణా ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని వారు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా తమకు లాభసాటిగా ఉండాలంటే కనీసం 10 శాతం మేర కొనుగోలు ధరలను పెంచాలని వారు అభ్యర్థించారు. అయితే మద్యం కంపెనీల డిమాండ్ సమంజసంగానే ఉన్నప్పటికీ ధరలను భారీగా పెంచితే అది రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి గండికొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణ సుదీర్ఘమైన అంతరాష్ట్ర సరిహద్దును పంచుకుంటోంది. తెలంగాణలో మద్యం ధరలు గనుక విపరీతంగా పెరిగితే.. రెండు రాష్ట్రాల మధ్య రేట్ల వ్యత్యాసం భారీగా పెరుగుతుందని అంటున్నారు.తెలంగాణలో కొనుగోలు ధరలు పెరిగితే.. అది అంతిమంగా రీటైల్ ధరలపై ప్రభావం చూపుతుంది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో గనుక రీటైల్ ధరలు తక్కువగా ఉంటే సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, గద్వాల వంటి ప్రాంతాల ప్రజలు ఆంధ్రప్రదేశ్ నుంచి మద్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దీనివల్ల తెలంగాణకు రావాల్సిన పన్నుల రూపంలోని భారీ ఎక్సైజ్ రాబడి తగ్గిపోయే ప్రమాదం ఉందని అధికారులు భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. అటు కంపెనీల ప్రయోజనాలను కాపాడుతూనే ఇటు సరిహద్దు ముప్పును అరికట్టేలా జస్టిస్ సునీల్ కిషోర్ కమిటీ ఎలాంటి సిఫార్సులు చేయబోతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కేసీఆర్ మాట్లాడిన మాటలే సీఎం రేవంత్ మాట్లాడారు.. అందులో తప్పేముంది?: యెన్నం



**హైదరాబాద్, జూన్ 08:** బీఆర్ఎస్ పార్టీలోని అగ్రనేతల వైఖరిని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మరోసారి ఎండగట్టారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎల్పీ మీడియా హాల్‌లో యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటారు.. మూసీ అభివృద్ధి వద్దంటారని పేర్కొన్నారు. అసలు ఇలాంటి ప్రతిపక్షాన్ని తానెప్పుడూ చూడలేదన్నారు. మీ భవిష్యత్తు మీకూ అర్థమవుతుందా? అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లను ఆయన సూటిగా ప్రశ్నించారు. అబద్ధాలు ప్రచారం చేసే వారికి గరుడ పురాణంలో శిక్ష ఖరారు చేస్తారన్నారు. హరీశ్ రావు శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. హెడ్ లైన్స్ కోసం హరీశ్ రావు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. 150 మీటర్లకు తుమ్మిడిహెట్టి నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం దానిని పట్టించుకోలేదని ప్రభుత్వ విప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహారాష్ట్ర గవర్నర్‌గా తెలంగాణ బీజేపీ నేత సీహెచ్ విద్యాసాగర్ రావు ఉన్నారని గుర్తు చేశారు. ఆయన్ని కూడా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో 600 ఎంజీడీ వాటర్ సప్లై హైదరాబాద్ మహానగరానికి ఉందన్నారు. పదేళ్లలో ఒక్క ఎంజీడీ వాటర్ కూడా హైదరాబాద్‌కు బీఆర్ఎస్ తీసుకు రాలేదని ఆయన చెప్పారు. పాలమూరు – రంగారెడ్డి కెనాల్ నిర్మాణం చేయకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తుందని యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీపీఆర్‌లో సగం బడ్జెట్ కూడా ఖర్చు పెట్టకుండా 90 శాతం పనులు చేయడం సాధ్యమా? అని తెలంగాణ ప్రభుత్వ వీప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. భూబకాసురల విషయంలో హైడ్రా.. హిట్లర్ అని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివర్ణించారు. హిట్లర్ కంటే కఠినంగా ఉంటామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. ఆ సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. నాడు కేసీఆర్ మాట్లాడిన మాటలనే సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని స్పష్టం చేశారు. అందులో తప్పేముందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధిస్తున్న బీఆర్ఎస్ నేతలకు యెన్నం శ్రీనివాస్ రెడ్డి చురకలంటించారు.


## హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్ నాథ్ ఎన్నిక చెల్లదన్న హైకోర్టు

**జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయిన అమర్‌నాథ్**

**జగన్ మోహన్ రావు నకిలీ పత్రాలు చెల్లించారంటూ బీసీసీఐకి ఫిర్యాదు**

**రన్నరప్ అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా ప్రకటించిన జస్టిస్ కైత్**

**అమర్‌నాథ్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధమన్న హైకోర్టు**




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాజకీయాల్లో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. హెచ్‌సీఏ అధ్యక్షుడు అమర్‌నాథ్ ఎన్నిక చెల్లదని స్పష్టం చేస్తూ, అతడిని వెంటనే పదవి నుంచి తొలగించాలని ఆదేశించింది. స్పెషల్ ఏజీఎం నిర్వహించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. 2023 అక్టోబర్ ఎన్నికల్లో అమర్‌నాథ్ కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో నాటి అధ్యక్షుడు జగన్ మోహన్ రావు చేతిలో ఓడిపోయారు. అయితే, జగన్ మోహన్ రావు సమర్పించిన 'శ్రీ చక్ర క్లబ్' పత్రాలు నకిలీవని, ఆ క్లబ్ ఉనికిలోనే లేదని అమర్‌నాథ్ బీసీసీఐ అంబుడ్స్‌మన్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో 2018లోనే జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి ఈ క్లబ్ మార్పు చట్టవిరుద్ధమని తీర్పునిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా, హెచ్‌సీఏ కార్యకలాపాలు ఆగకూడదనే ఉద్దేశంతో రన్నరప్‌గా నిలిచిన అమర్‌నాథ్‌ను అధ్యక్షుడిగా జస్టిస్ కైత్ ప్రకటించారు. అయితే, రన్నరప్‌గా ఉన్న వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. అమర్‌నాథ్ ఎన్నిక నిబంధనలకు విరుద్ధమని తేల్చింది. ఈ తీర్పుతో హెచ్‌సీఏలో మళ్లీ ఎన్నికల వేడి మొదలైంది.

# మరో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీసీ నేత




**కరీంనగర్, జూన్ 8:**వచ్చే అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది బీఆర్ఎస్ అధిష్టానం. అందులో భాగంగా సభ్యత్వ నమోదును ప్రయారిటీలో తీసుకుని ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయి ఇన్చార్జ్‌లను నియమించారు. ఆపని పూర్తవగానే.... గ్రామ, మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నారు. ఈసారి ఆ కార్యవర్గమే సంచలనం అయ్యే అవకాశం ఉందని చెప్పుకుంటున్నాయి గులాబీ వర్గాలు. వెనుకబడిన తరగతులకు ప్రతినిధిగా పార్టీలో ఓ పెద్ద పోస్ట్ క్రియేట్ చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ ఉన్నారు. పార్టీ వ్యవహారాలన్నీ ఈ రెండు పదవుల చుట్టూనే తిరుగుతుంటాయని ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. అయితే... ఇక్కడే కొత్త ఆలోచన చేస్తోందట అధిష్టానం. కుటుంబ ముద్ర నుంచి బయటపడటంతో పాటు సామాజిక సమీకరణల్ని గట్టిగా పాటిస్తున్నామని చెప్పే క్రమంలో...కేటీఆర్‌కు సమాంతరంగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌ని సృష్టించాలనుకుంటున్నట్టు సమాచారం. అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగే సెప్టెంబర్, అక్టోబర్‌లోనే ఈ కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకాన్ని కూడా చేపట్టాలనుకుంటున్నట్టు తెలుస్తోంది.ఆ పోస్ట్‌లో ఒక బీసీ నేతను నియమించాలనుకుంటున్నారన్నది బీఆర్ఎస్ ఇంటర్నల్ టాక్. కొత్తగా మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఏర్పాటు చేయడానికి చాలా కారణాలు ఉన్నాయని అంటున్నారు పార్టీ నేతలు. ప్రస్తుతం దేశంతో పాటు రాష్ట్రంలో కూడా బీసీ ఉద్యమం వాయిస్ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసిందని బీఆర్ఎస్ పదేపదే చెబుతోంది. ఈ సమయంలో బీసీలకు న్యాయం చేసేది తామేనని చెప్పుకునే క్రమంలో కేటీఆర్ స్థాయికి సమానంగా ఉండే మరో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ సృష్టించి దాన్ని బీసీ నేతలు ఇవ్వాలని భావిస్తున్నారట. అలా.... బీసీ నేతకు పార్టీలో కేటీఆర్‌తో సమాన స్థాయి ఇవ్వడం ద్వారా బలహీనవర్గాలకు ప్రాధాన్యం, కుటుంబ ముద్ర చెరిపేసుకోవడం లాంటి బహుళ లక్ష్యాలను సాధించాలనుకుంటున్నట్టు సమాచారం. ఆ కొత్త పదవికి ఎవర్ని ఎంపిక చేయాలనే దానిపై కూడా కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్టు చెబుతున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు, హైదరాబాద్ మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల స్థానానికి త్వరలో ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి ఆ జిల్లాలకు సంబంధించిన నేతను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రకటిస్తారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ముందు వరసలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం తలసాని గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఈ మూడు కార్పొరేషన్ల పరిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోనే సమావేశాలు జరుగుతున్నాయి. వచ్చే గ్రేటర్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయనకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారన్న అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరోవైపు తలసానితో పాటు మరికొంత మంది బీసీ నేతల పేర్లు కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి రేస్‌లో వినిపిస్తున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా నుంచి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేరు కూడా పరిశీలనలో ఉందట. ఉత్తర తెలంగాణలో కీలక నేతగా ఉన్న మరో మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేరు కూడా బీసీ కోటాలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే... పార్టీలో సీనియర్ నేత అయిన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయట. దీంతో... ఫైనల్‌గా కొత్త పదవి ఎవర్ని వరిస్తుందోనని ఆసక్తిగా చూస్తున్నాయి గులాబీ వర్గాలు.

# ప్రతి 12 కొత్త వాహనాల్లో ఒకటి ఎలక్ట్రిక్

**హైదరాబాద్, జూన్ 8:**తెలంగాణలో 2025-26 ఫైనాన్షియల్ ఇయర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది రిజిస్టర్ అయిన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాల్లో 91,637 ఎలక్ట్రిక్ వాహనాలే (8.6 శాతం). అంటే ప్రతి 12 వాహనాల్లో ఒకటి ఈవీ కావడం విశేషం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సగానికి పైగా వాహనాలు రిజిస్టర్ అయ్యాయి. ఈవీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 769.81 కోట్ల జీవితకాల పన్ను మినహాయింపులను అందించడం ఈ వృద్ధికి కీలక దోహదకారిగా నిలిచిందని నిపుణులు చెబుతున్నారు.తెలంగాణలో పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థ దిశగా అడుగులు శరవేగంగా పడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం (2025-26) లో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు సరికొత్త రికార్డులను సృష్టించాయి. ఈ కాలంలో మొత్తం 91,637 ఎలక్ట్రిక్ వాహనాలు రవాణా శాఖ వద్ద నమోదయ్యాయి. ఈ ఏడాది రాష్ట్రంలో నమోదైన మొత్తం 10.62 లక్షల కొత్త వాహనాలలో ఇవి ఏకంగా 8.6 శాతం వాటాను దక్కించుకోవడం విశేషం. ఈ గణాంకాలను పరిశీలిస్తే.. తెలంగాణలో రిజిస్టర్ అయిన ప్రతి 12 కొత్త వాహనాలలో ఒకటి ఖచ్చితంగా ఎలక్ట్రిక్ వాహనమేనని స్పష్టమవుతోంది.రాష్ట్రంలో వాహనాల కొనుగోలు సామర్థ్యం, సొంత వాహనాల వాడకం విపరీతంగా పెరుగుతున్న తరుణంలోనే ఈ ఈవీ విప్లవం కూడా ఊపందుకుంది. 2025-26 లో తెలంగాణ రోడ్లపైకి రికార్డు స్థాయిలో 10.62 లక్షల నూతన వాహనాలు వచ్చాయి. అంటే సగటున ప్రతిరోజూ దాదాపు 2900 కొత్త వాహనాలు రాష్ట్ర రవాణా నెట్‌వర్క్‌లో భాగమవుతున్నాయి. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, ప్రజల తలసరి ఆదాయం, వ్యయ సామర్థ్యం పెరగడం, విస్తరిస్తున్న పారిశ్రామిక కార్యకలాపాలు, ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిసరాల్లో వ్యక్తిగత ప్రయాణ సాధనాలకు పెరిగిన డిమాండ్ ఈ భారీ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.గ్రేటర్ హైదరాబాద్, దాని పరిసర ఐటీ కారిడార్ పరిధిలోని జిల్లాలే ఎప్పటిలాగే వాహన రిజిస్ట్రేషన్లలో సింహభాగాన్ని ఆక్రమించాయి. హైదరాబాద్ జిల్లాలో 1,97,539 కొత్త వాహనాలతో మొదటి స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలో 1,87,044 రిజిస్ట్రేషన్లతో తర్వాతి స్థానాన్ని దక్కించుకుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 1,75,630 నూతన వాహనాలతో మూడో స్థానంలో నిలించింది. ఈ మూడు జిల్లాల పరిధిలోనే రాష్ట్రంలోని మొత్తం కొత్త వాహన రిజిస్ట్రేషన్లలో సగానికి పైగా అంటే 50 శాతానికి పైనే నమోదు కావడం గమనార్హం. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత ప్రోత్సహించడానికి, కొనుగోలుదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి తెలంగాణ



ప్రభుత్వం సబ్సిడీలు, పన్ను మినహాయింపులను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈవీ కొనుగోలుదారులకు ఏకంగా రూ. 769.81 కోట్ల విలువైన లైఫ్‌టైమ్ టాక్స్ మినహాయింపులను ప్రభుత్వం పొడిగించింది. ఈ భారీ ప్రోత్సాహకాలు ఈవీల ప్రారంభ కొనుగోలు వ్యయాన్ని తగ్గించి, పెట్రోల్-డీజిల్ వాహనాల నుండి బ్యాటరీ వాహనాల వైపు వేగంగా మారడానికి పౌరులను ప్రేరేపిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.

# ఆర్మూర్ లో గుప్తా వర్సెస్ గుప్తా



**నిజామాబాద్ జూన్ 8:**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మధ్య రాజకీయ వైరం పీక్స్‌కు చేరిందట. ఇద్దరి మధ్య విమర్శలు ప్రతివిమర్శలు, సవాళ్లు-ప్రతిసవాళ్లతో స్థానిక రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బీజేపీ శాసనసభ్యుడు ధన్‌పాల్‌కు మాస్ లీడర్‌గా ప్రజల్లో గుర్తింపు ఉంది. వివాదాలకు దూరంగా, నిత్యం ప్రజలకు దగ్గరగా ఉంటారని కూడా చెప్పుకుంటారు. ఇటు మాజీ ఎమ్మెల్యే బిగాలను మిస్టర్ డెవలప్‌మెంట్ అని పిలుస్తుంటారు స్థానికంగా. పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన బిగాల గణేష్ గుప్తా... అర్బన్ అభివృద్ధికి బాగానే పని చేసినట్టు చెప్పుకుంటారు. అలా... ఇద్దరిలో ఎవరి క్రేజ్ వారికి ఉన్నా.... ఇద్దరిదీ ఒకే సామాజికవర్గం అయినా....చెరో పార్టీలో ఉండటం వల్ల ఏళ్ళుగా రాజకీయ వైరం కొనసాగుతోంది. గతంలో బిగాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. ప్రతిపక్ష నేతగా ఉన్న ధన్‌పాల్ తీవ్ర స్దాయిలో విమర్శలు చేసేవారు. అభివృద్ధి పనుల్లో జాప్యంపై సమయం దొరికినప్పుడల్లా మాటల తూటాలు పేల్చేవారు. అలా.. ఇద్దరు ఉప్పు-నిప్పులా మారారు. కానీ... తర్వాత ఓడలు బండ్లు- బండ్లు ఓడలు అయ్యాయినిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ధన్‌పాల్ ఎమ్మెల్యే అవగా... బిగాల మాజీగా మిగిలిపోయారు. తన హయాంలో మొదలుపెట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ఎమ్మెల్యే ధన్‌పాల్ కావాలనే నిర్వీర్యం చేస్తున్నారంటూ అవకాశం దొరికినప్పుడల్లా.. విమర్శిస్తున్నారు మాజీ ఎమ్మెల్యే. అందుకు సిట్టింగ్ కూడా ఎప్పటికప్పుడు కౌంటర్ ఇస్తున్నారు. ఐతే ఇప్పుడు ఆ విమర్శల పరంపర పీక్స్‌కు చేరుకుంది. మున్సిపాలిటీలో ఎండిన మొక్కల సాక్షిగా పొలిటికల్ ప్రకంపనలు రేగుతున్నాయి. అసలే దశాబ్దకాలంగా సాగుతున్న వైరానికి ఇప్పుడీ ఎండు మొక్కల కారణంగా మంట గట్టిగానే అంటుకుంది. నిజామాబాద్‌లో డివైడర్స్ మధ్య తన హయాంలో నాటిన మొక్కలు ఇటీవల ఎండిపోవడం చూసి చలించిపోయారట మాజీ ఎమ్మెల్యే బిగాల. ఆ ఎండిన చెట్లకే బిందెలతో స్వయంగా నీళ్లు పోసి నిరసన తెలిపారాయన. ఇటు మినీ ట్యాంక్‌బండ్‌కు నెల రోజులుగా తాళం వేసి ఉండటాన్ని చూసి స్వయంగా పరిశీలించారాయన. తర్వాత బీజేపీ ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో విరుచుకుపడ్డారు ఎక్స్ ఎమ్మెల్యే. ఉద్దేశ్యపూర్వకంగానే తన హయంలో చేసిన అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ విమర్శించారు బిగాల. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా రాజీనామా కోసం డిమాండ్ చేశారు. అందుకు ధన్‌పాల్ కూడా ఘాటుగా రియాక్ట్ అయ్యారు.

## 2015 నుండి ఈరోజు వరకు కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించడంలేదు

**బీఆర్ఎస్ క్రిశాంక్**

**హైదరాబాద్:**హిట్లర్ నాకు స్ఫూర్తి అని రేవంత్ రెడ్డి చెబుతున్నాడు. హిట్లర్ హంతక బృందం స్ఫూర్తితోనే హైడ్రాను ఏర్పాటు చేసానని చెప్పాడు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో పేదల ఇళ్ల కూల్చివేతలను పోల్చుతున్నాడని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి క్రిశాంక్ ఆరోపించారు. హిట్లర్ చేసిన తప్పులకు జర్మనీ ప్రజలు ఇప్పటికీ క్షమాపణ చెబుతూనే ఉన్నారు.. అలాంటి వ్యక్తి రేవంత్ రెడ్డికి స్ఫూర్తి అంట? ఇవాళ దాన్ని ప్రశ్నించినందుకు కేసులు పెడుతున్నారు. మాట్లాడింది రేవంత్ రెడ్డి అయితే మా మీద కేసులు ఏంది.. కేసు వేయాల్సింది రేవంత్ రెడ్డి మీద కదా? ట్వీట్ చేసిన వాళ్ల మీద కేసు పెడితే ఎక్స్ వాళ్ళు వాళ్లకు సమాచారం ఇవ్వొద్దని పోలీసులు నోటీసులో పేర్కొన్నారు.. సమాచారం ఇస్తే దేశం వదిలి పారిపోతాం అంట. ఇది కాదా అసలైన హిట్లర్ పాలన అని ప్రశ్నించారు.బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్కు వ్యతిరేకంగా సొంత పార్టీకి చెందిన మరో ఎంపీ బ్యానర్లు కట్టిస్తున్నాడు. 2015 నుండి ఈరోజు వరకు కంటోన్మెంట్ ఎన్నికలు నిర్వహించలేదు. అప్పటి నుండి బీజేపీ నామినేటెడ్ సభ్యులను నియమిస్తుంది, ఈరోజు వారిలో వారే గొడవలు పడుతున్నారు. మా కంటోన్మెంట్ అంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఈటెల రాజేందర్ గారని నిలదీసారు.

# బంజారాహిల్స్ లో అగ్నిప్రమాదం..

**ఇంట్లో పేలిన ఫ్రిడ్జ్**

**హైదరాబాద్:**బంజారాహిల్స్ లోని ఉదయ్ నగర్ బస్తీలో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బస్తిలోని అమర్ సింగ్ అనే వ్యక్తి నివాసంలో ఫ్రిడ్జ్ పేలడంతో ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు ఫైర్ అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంతో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి, వస్తువులతో పాటు అమర్ సింగ్ కుటుంబం సంపాదించిన డబ్బులు సుమారు 50 వేల వరకు ఖాళీ బూడిద అయినట్లు వారు ఆవేదన వ్యక్తీ చేశారు. రెవెన్యూ అధికారులు పంచనామా చేసారు.

## పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు



**ఢిల్లీ, జూన్ 8 :** పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రేమ సంబంధాలు అన్నీ వివాహానికి దారితీయవని తెలిపింది. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో ఏర్పడిన ప్రేమ బంధం తర్వాత వివాహంగా మారకపోయినా, దానిని మోసం లేదా నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అలాగే, ప్రేమలో ఉన్న సమయంలో వివాహం చేసుకుంటామని భావించి శారీరక సంబంధం ఏర్పడినప్పటికీ, తర్వాత వివిధ కారణాల వల్ల పెళ్లి జరగకపోతే ప్రతి సందర్భంలోనూ అది మోసం చేసినట్లుగా భావించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన సమయంలో వివాహం చేసుకునే నిజమైన ఉద్దేశం ఉందా..?, లేదా..? అనే అంశాన్ని ఆయా కేసుల వారీగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం సూచించింది. ఇద్దరి పరస్పర సమ్మతితో ఏర్పడిన సంబంధాలు, మోసపూరితంగా వివాహ వాగ్దానం చేసి ఏర్పడిన సంబంధాల మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం తెలిపింది. కేవలం సంబంధం వివాహానికి దారితీయలేదనే కారణంతో ఒకరిపై మరొకరు మోసపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు వ్యక్తిగత స్వేచ్ఛ, పరస్పర అంగీకారం, ఆధునిక సామాజిక సంబంధాలపై న్యాయవ్యవస్థ దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు చెబుతున్నారు

వార్తాతరంగాలు

మంగళవారం 09 జూన్ 2026

# ఉపాధి హామీ కూలీలకు రూ.800 కూలి చెల్లించాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య....

**రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ )** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలు చేస్తున్న ఫోటో అటెండెన్స్ (ఫోటో యేషన్) విధానాన్ని వెంటనే నిలిపివేయాలని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.800 వేతనం చెల్లించి ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు ఈ మేరకు షాద్‌నగర్ ఆర్డీవోకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరును మార్చి అమలు చేస్తోందని, పేదలు, కూలీల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విమర్శించారు దేశంలో కోట్లాది మంది రోజువారీ కూలి పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి వేతనాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు లేని విధంగా ఉపాధి హామీ కూలీలకు రోజుకు రెండు పూటలా మస్టర్ నమోదు, ఫోటో అటెండెన్స్ విధించడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు ఫోటో అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, కొలతలతో సంబంధం లేకుండా రోజుకు



రూ.800 కూలి చెల్లించాలని, ఏడాదికి 200 రోజుల పని హామీ కల్పించాలని డిమాండ్ చేశారు అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలను నియంత్రించి, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి పేద



కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల వెంకటేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు జి. జంగయ్య, కొందుర్గు మండల కార్యదర్శి సీబీ చిన్న చంద్రయ్య, కేశంపేట మండల అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కొత్తూరు మండల నాయకుడు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేరు పై శివాలయంలో ప్రత్యేక పూజలు



**దేవరకద్ర, అమరచింత జూన్ 8 (స్కై న్యూస్);** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం శివాలయంలో డాక్టర్ వాకిటి శ్రీహరి మంత్రి పదవిక ప్రమాణ స్వీకారం చేసి నేటికీ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ఎస్. రాధ అరుణ్ కుమార్ మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు , మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు గా ప్రమాణ స్వీకారం చేసి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశానుసారం అమరచింత మున్సిపాలిటీ లోని శివాలయంలో ఉదయం 11:00 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్యాం కుమార్, కోఆప్షన్ సభ్యులు తోఫిక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జింక రవి యాదవ్ ,మహిపాల్, చిన్న, చిరంజీవి,అశ్వక్, అనిఫ్. శాంతి వర్ధన్ దిల్ రాజు, అశోక్, విక్రమ్, రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**జోగులాంబ గద్వాల, జూన్ 8 (స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని వేద నగర్‌లో దయానంద విద్యా సమితి మరియు డీ.వీ.ఎం అల్యూమిని సొసైటీ ఆధ్వర్యంలో, కర్నూలుకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. సరయు రెడ్డి (ఎంబీబీఎస్, ఎండీ, కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్), డాక్టర్ కె. సింధూర (పీడియాట్రీషియన్), డాక్టర్ ఎస్. శశికిరణ్ (ఈఎన్‌టీ స్పెషలిస్ట్), డాక్టర్ కె. వినోద్ ఆచారి (ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్) పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరంలో రోగులకు ఈసీజీ, షుగర్ పరీక్షలు, టూ-డీ ఎకోతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందజేశారు. ఈ



సందర్భంగా దయానంద విద్యా మందిర్ కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం



సంతోషకరమన్నారు. కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి, హరిచరణ్, సత్యకుమార్, వరలక్ష్మి, అనిత, మహేశ్వరి, సుజాత, తారాబాయి తదితరులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్లో పేషెంట్లకు పండ్ల పంపిణీ



**ఉట్కూర్ జూన్ 8( స్కై న్యూస్ ).** మన ప్రియతమ నాయకులు డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారు రాష్ట్ర మంత్రి పదవి చేపట్టి ఒక్క సంవత్సరం పూర్తయిన శుభ సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలో పూజా కార్యక్రమం నిర్వహించి తదుపరి వికలాంగులకు పండ్ల పంపిణీ మరియు అదే విధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉట్కూరు మండల అధ్యక్షులు కోరం మహేష్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, కుంటిమారి రఘు, మాజీ ఎంపీటీసీ గోవిందప్ప, మాజీ ఎంపిటిసి శివ రాములు, జగదీష్ గౌడ్,నగేష్ గౌడ్,ఇడికి శంకర్ గౌడ్, వార్డు నెంబర్ మల్లేష్, వార్డు నెంబర్ అనిల్, బండి నరేష్, డాక్టర్ రఘు,అశోక్,చందు,బసిరెడ్డి శంకర్, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమం చేపట్టి అన్నగారి కి శుభాకాంక్షలు తెలిపిన ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

# చిన్న వర్షానికే పొంగుతున్న డ్రైనేజీలు


**ఇళ్లల్లోకి మురుగునీరు**

**ఇదేం కర్మ అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న షాద్‌నగర్ ప్రజలు**



**రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కురిసిన స్వల్ప వర్షానికే డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పట్టణంలోని విజయనగర్ కాలనీలోని ఈడెన్ ప్లాజా గార్డెన్ ఫంక్షన్ హాల్ సమీప ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొంది చిన్నపాటి వర్షానికే డ్రైనేజీ వ్యవస్థ విఫలమవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి సమీపంలోని ఇళ్లలోకి చేరిందని స్థానికులు వాపోతున్నారు దీంతో దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు తమ పరిస్థితిని వీడియోల ద్వారా వెల్లడిస్తూ మాకు ఇదేం కర్మ పట్టింది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం ఇప్పుడే ప్రారంభమైన నేపథ్యంలో ప్రస్తుతం పరిస్థితి ఇలా ఉంటే భారీ వర్షాలు కురిసే రోజుల్లో మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

## ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలనీ అడిషనల్ కలెక్టర్ కు వినతి



**దేవరకద్ర, అమరచింత జూన్ 8 (స్కై న్యూస్);** అమరచింత లోని 4.5.వార్డుల ప్రజా పాలన సభ కు ముఖ్య అతిగా వచ్చిన అడిషనల్ కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యస్ ఎమ్. అరుణ్ కుమార్ కోఆప్షన్ సభ్యులు యస్. అజయ్. రవికుమార్ లు కలిసి వినతి పత్రం యిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల రాష్ట్రలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేస్తున్నందున అమరచింత లోని దళిత వాడలో ప్రీ స్కూల్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించాలని కోరారు.

# పర్వతాపూర్ గ్రామంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామ సభ

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి :ఎంపీడీవో శ్రీరామ్**

**తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి గ్రామ ప్రజలకు సూచన**

**రంగారెడ్డి జిల్లా జూన్ 8: (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం పర్వతాపూర్ గ్రామంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పారిశుధ్యంపై గ్రామ సభ నిర్వహించారు గ్రామ సర్పంచ్ బోయ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు మండల ఎంపీడీవో శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ ప్రజలు తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను విడివిడిగా సేకరించి గ్రామపంచాయతీ వాహనాలకు అందించాలని సూచించారు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న



ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వినియోగించాలని మిషన్ భగీరథ ఏఈ ముఖేష్ రెడ్డి తెలిపారు వ్యవసాయ శాఖ ఏఈఓ వాసవి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఎరువులు పొందాలని సూచించారు సభలో గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు" అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, రైతులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే జి ఎం ఆర్ సమక్షంలోభారీ చేరికలు...



**చిన్న చింతకుంట జూన్ 8 (స్కై న్యూస్);** చిన్న చింత కుంట మండలం ఫర్దిపూర్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, మండల ప్రధాన కార్యదర్శి కావాలి నరేష్ కుమ్మరి ఆంజనేయులు, పూజారి మల్లేష్, కావాలి నరేందర్, కావాలి శ్రీశైలం, కుర్వ పెద్ద అంజి, మంగలి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నుండి మంగలి కరుణాకర్, మరికల్ మల్లప్ప, మంగలి రఘు, మంగలి జగదీష్, కుమ్మరి నరేష్, కావాలి నడిపి కుర్మప్ప, చాకలి నరేష్, మంగలి రాజు, ప్యాట గోవర్ధన్ తదితరులు పెద్ద ఎత్తున సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు జ్ఞానచైతన్య రథయాత్ర...





**అచ్చంపేట జూన్ 8 (స్కై న్యూస్):** మహనీయుల ఆశయాల సాధనతో పాటు, దేశ రాజ్యాంగ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజల్లో చైతన్యం కల్పించడమే 'జ్ఞానచైతన్య రథయాత్ర' ముఖ్య లక్ష్యమని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ రథయాత్రను ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ ప్రగతికి, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుల జీవిత విశేషాలను, వారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం, ముఖ్యంగా యువతలో జ్ఞానాన్ని, సామాజిక స్పృహను పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న రథయాత్రలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి రాజ్యాంగమే దిక్సూచి. ఆ రాజ్యాంగ ఫలాలు నిరుపేదలకు, వెనుకబడిన వర్గాలకు చేరినప్పుడే మహనీయుల కలలు సాకారమవుతాయి. నియోజకవర్గ ప్రజల్లో, ముఖ్యంగా యువతీ యువకుల్లో ఈ అంశాలపై చైతన్యం నింపేందుకు ఈ రథయాత్ర ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథయాత్రకు ఘన స్వాగతం పలికారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి..

**కొత్తూరు ఎంపిఓ విజయలక్ష్మి**

**మక్తగూడలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామసభ**




**రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ )** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో సర్పంచ్ బోకుల శ్రీరాముల ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు ఎంపీఓ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికి ప్రత్యేక గ్రామ సభలు దోహదపడతాయన్నారు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభి వృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని కొత్తూరు ఎంపిఓ విజయలక్ష్మి అన్నారు అదేవిధంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన ఆమె కల్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్, గ్రామ సెక్రెటరీ రవణీల, వార్డు సభ్యులు బోకుల రాజు, కృష్ణ, చందర్, కాట్న యశోద, రజిత, లావణ్య, బీటెక్ రాందాస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



# ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలకు భారీ డిమాండ్




రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ ) రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలకు ఈసారి భారీ డిమాండ్ నెలకొంది పాలిసెట్ తొలి విడత సీట్ల కేటాయింపులోనే ఇప్పటికే 92 శాతం సీట్లు భర్తీ అయినట్లు అధికారులు వెల్లడించారు ముఖ్యంగా సీఎస్ఈ, ఈసీఈ, మెకానికల్, సివిల్ వంటి కోర్సులకు విద్యార్థుల నుంచి అధిక స్పందన లభిస్తోంది తక్కువ ఫీజులతో నాణ్యమైన సాంకేతిక విద్య అందుతుండటంతో ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల వైపు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు తెలిపారు రెండో విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేయనున్నారు.

# ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్

**విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాలు జారీ చేశారు**




రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ ) మొయినాబాద్ ఫామ్‌హౌస్ జంట హత్య కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న కరీమా బేగంను విచారణ నిమిత్తం కరణ్‌కట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లగా, ఆమె పోలీసుల కళ్లుగప్పి యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది ఈ ఘటనపై విచారణ అనంతరం విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మహిళా కానిస్టేబుల్ సునీతతో పాటు యాలాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ బస్వరాజ్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ స్నేహా మెహ్రా ఉత్తర్వులు జారీ చేశారు ఈ ఘటన పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది.

# మక్తల్ పడమటి అంజనేయ స్వామి ఆలయం లో అన్నదాన కార్యక్రమం





మక్తల్ జూన్ 8( స్కై న్యూస్ )తెలంగాణ రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టి దిగ్విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మక్తల్ పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకిటి శ్రీహరి గారి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణపై అవగాహన సదస్సు...



జోగులాంబ గద్వాల, జూన్ 8 (స్కై న్యూస్):ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ద్వారా ఖచ్చితమైన ఓటర్ జాబితా తయారు చేయడానికి వీలు కలుగుతుందని,ప్రతి ఒక్కరు బిఎల్ఓ లకు సహకరించాలని మల్దకల్ తాసిల్దార్ ఘన్సీరాణి తెలిపారు.సర్ పై మండలంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం మండల పరిధిలోని పాల్వాయి,అడవి రావులచెరువు,చర్ల గార్లపాడు,పెద్దతండ,నీలిపల్లి, దాసరపల్లి గ్రామాలను పర్యటించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి ఇంటింటికి బిఎల్ఓ లు పర్యటిస్తారని వారికి ఓటర్ల వివరాలు తెలపాలని సూచించారు. 2002లో సర్వే నిర్వహించారని 20 సంవత్సరాల తర్వాత సమగ్ర ప్రక్షాళన అవసరం ఏర్పడిందని తెలిపారు.బిఎల్ ఓఇంటిని సందర్శించే సమయంలో ఓటరు ఇంట్లో లేకపోతే కుటుంబంలోని ఎవరైనా వయోజన సభ్యులు ఎన్యూమరేషన్ ఫారంపూర్తి చేసి బిఎల్ ఓ కు ఇవ్వాలన్నారు.లేనిపక్షంలో అధికారిక వెబ్సైట్ ఆర్.వోటర్స్.ఎసిఐ.గవ్.ఇన్ నుండి పొందవచ్చు అని తెలిపారు. సకిలీ ఓటర్లను తొలగించేందుకు అర్హులైన వారిని ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిందన్నారు. జనాభా గణన 2027లో భాగంగా మొదట ఇండ్ల గణన ప్రక్రియను ప్రస్తుతం నిర్వహిస్తున్నందున ఎన్యూమరేటర్లు సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓలు ఇంటింటికి వచ్చే సర్వే నిర్వహిస్తారని, జులై 31 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురిస్తారని తెలిపారు.30 ఆగస్టు నుండి అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని 31 సెప్టెంబర్ లో పరిష్కరిస్తారని తెలిపారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేస్తారని ఆమె తెలిపారు.జనగణన గురించి మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాలలో జనగణన 100% పూర్తి చేశామని తాసిల్దారు వివరించారు.నిరాధార వార్తలు రాస్తే చర్యలు తప్పవు..రెవెన్యూ వ్యవస్థ పై నిరాధార వార్తలు రాసే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయం ద్వారా జరిగే సేవలపై ఎలాంటి అపోహలు ఆరోపణలు వచ్చిన వెంటనే వివరణ తీసుకుని ప్రచురించాలన్నారు.నిరాధార వార్తా సేకరణ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఆమె తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి క్రియేటర్ ఎకానమీ సమ్మిట్ విజయవంతం....

**అమరావతిలో ఘనంగా జరిగిన 'క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026'**

**అమరావతి, జూన్ 8:** భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ (భారత్ ఐవీఫ్), రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ **(RTIH)**, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "క్రియేటర్స్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026" చినకాకానిలోని **RTIH** ప్రాంగణంలో విజయవంతంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి డిజిటల్ క్రియేటర్లు, ఇన్నోవేటర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో తొలి క్రియేటర్ ఎకానమీకి అంకితమైన ప్రధాన సదస్సుగా నిలిచిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా క్రియేటర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విద్యార్థులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. కంటెంట్ సృష్టి, కృత్రిమ మేధస్సు **(AI)**, క్రియేటర్ మోనిటైజేషన్, మేధో సంపత్తి హక్కులు **(IPR)**, బ్రాండ్ భాగస్వామ్యాలు, వ్యవస్థాపకత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. భవిష్యత్ క్రియేటర్ ఎకానమీ అవకాశాలపై చర్చలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా నిర్వహించిన "క్రియేటర్స్ జోన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026" కార్యక్రమంలో డిజిటల్ కంటెంట్, సృజనాత్మకత, సామాజిక ప్రభావం రంగాల్లో విశిష్ట కృషి చేసిన పలువురు డిజిటల్ క్రియేటర్లను సత్కరించారు.ఈ సందర్భంగా భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ విశ్వ జవీ మాట్లాడుతూ, "క్రియేటర్ ఎకానమీ కొత్త ఆవిష్కరణలు, ఉపాధి, వ్యాపార అవకాశాలకు మార్గం సుగమం చేస్తోంది. ఈ సమ్మిట్ ద్వారా క్రియేటర్లకు అవసరమైన జ్ఞానం, పరిశ్రమతో అనుసంధానం, అవకాశాలను అందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో బలమైన క్రియేటర్ ఎకోసిస్టమ్‌కు పునాది వేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చాము" అన్నారు.భారత్ ఐవీఫ్ సహ వ్యవస్థాపకులు, ఉపాధ్యక్షులు విపిన్ ఉన్ని మాట్లాడుతూ, "డిజిటల్ యుగంలో క్రియేటర్లే కొత్త తరహా వ్యవస్థాపకులు. క్రియేటివిటీని అవకాశాలతో అనుసంధానం చేస్తూ, కంటెంట్ క్రియేషన్‌ను కెరీర్ క్రియేషన్‌గా మార్చే వేదికను క్రియేటర్స్ జోన్ ద్వారా నిర్మిస్తున్నాము. క్రియేటర్లను శక్తివంతం చేయడం, సమాజాలను బలోపేతం చేయడం, భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటం మా లక్ష్యం" అన్నారు.శ్రీమతి ధాత్రి రెడ్డి, , సీఈఓ,ఇన్చార్జ్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) మాట్లాడుతూ, "భవిష్యత్తు క్రియేటర్లు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులదే. ప్రతిభను ప్రోత్సహించే, ఆవిష్కరణలను పెంపొందించే వేదికలను నిర్మించడం ఆర్‌టీఐహెచ్ లక్ష్యం. క్రియేటర్స్ జోన్ ద్వారా యువతకు జ్ఞానం, సాంకేతికత, నెట్‌వర్క్‌లు, అవకాశాలను అందించి డిజిటల్ ఎకానమీలో స్థిరమైన కెరీర్‌లను నిర్మించేందుకు తోడ్పడుతున్నాము" అన్నారు.ట్రూజోన్ సోలార్ ఐ సన్‌టెక్ సీఈఓ జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ, "సుస్థిరత ఇప్పుడు ఒక ఎంపిక కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణహిత శక్తి పరిష్కారాల వైపు దేశం అడుగులు వేస్తున్న ఈ సమయంలో ప్రజల్లో అవగాహన కల్పించడంలో క్రియేటర్ల పాత్ర కీలకం. ఆవిష్కరణ, సాంకేతికత, డిజిటల్ కథనాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే క్రియేటర్స్ జోన్ వంటి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉంది" అన్నారు.తెనాలి డబుల్ హార్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో వినియోగదారులు విశ్వసించే వ్యక్తుల కథలు, అనుభవాలు, సూచనల ద్వారా ఉత్పత్తులను తెలుసుకుంటున్నారు. ఆధునిక మార్కెటింగ్‌లో క్రియేటర్ ఎకోసిస్టమ్ కీలక భాగంగా మారింది. వినియోగదారుల ఎంపికలను ప్రభావితం చేస్తూనే తమ స్వంత డిజిటల్ వ్యాపారాలను నిర్మించుకునే క్రియేటర్లను ప్రోత్సహించడం ఎంతో అవసరం" అన్నారు."గ్రామీణ మూలాల నుంచి డిజిటల్ ప్రపంచం వరకు" అనే ప్రధాన అంశంతో నిర్వహించిన ఈ సమ్మిట్, చిన్న పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల యువతకు డిజిటల్ వేదికల ద్వారా విస్తృత అవకాశాలు, మార్కెట్లు, ప్రేక్షకులను చేరుకునే మార్గాలను చర్చించింది.ఆంధ్రప్రదేశ్‌లో క్రియేటర్ ఎకానమీని మరింత బలోపేతం చేయడానికి క్రియేటర్లు, స్టార్టప్‌లు, బ్రాండ్లు, విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ భాగస్వాముల మధ్య సహకారాన్ని పెంపొందించే దీర్ఘకాలిక కార్యక్రమాలకు ఈ సమ్మిట్ నాంది పలికిందని నిర్వాహకులు తెలిపారు.





# ప్రజల భాగస్వామ్యంతో పట్టణాభివృద్ధికి కృషి...

**షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభల నిర్వహణ**

**వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్మన్**





రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ ) రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 9, 18, 21, 26, వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు ఈ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి హాజరై ప్రజలతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ వసంత, 18వ వార్డు కౌన్సిలర్ సంతోషిబాయి చందూలాల్, 26వ వార్డు కౌన్సిలర్ ఎస్పీ శివ, 9వ వార్డు కౌన్సిలర్ అశోక్, 2వ వార్డు కౌన్సిలర్ బచ్చలి నరేష్, కో-ఆప్షన్ సభ్యులు సుజీవన్, సయ్యద్ ఖదీర్, తంగడపల్లి శంకర్, కాలనీవాసులు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు వార్డు స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# సఖి కేంద్రంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలి...

**సిబ్బంది నిబద్ధతతో పని చేయకుంటే కఠిన చర్యలు.**

**సఖి కేంద్ర సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల,జూన్8(స్కై న్యూస్):**సఖి కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాలలోని సఖి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్ తదితర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయకపోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని మండిపడ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరఫున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# గూడూరులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపల విక్రయాలు



రంగారెడ్డి జిల్లా జూన్ 8: ( స్కై న్యూస్ ) పుడమి పులకించి, తొలకరి జల్లులతో రైతాంగానికి ఆశలు నింపే మృగశిర కార్తె సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపలకు విశేష ఆదరణ లభిస్తోంది మృగశిర కార్తె రోజున చేపలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేస్తున్నారు ఈ నేపథ్యంలో కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపల విక్రయాలు జోరుగా సాగాయి సంఘం అధ్యక్షుడు గుండు సురేష్ ముదిరాజ్ పర్యవేక్షణలో చేపలను విక్రయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక చెరువుల్లో పట్టిన తాజా చేపలు ఎంతో రుచికరంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైనవని తెలిపారు మృగశిర కార్తె సందర్భంగా గ్రామాల్లో చేపల కొనుగోలు కోసం పట్టణ ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని పేర్కొన్నారు చేపల విక్రయాలతో గూడూరు గ్రామంలో సందడి నెలకొనగా, మత్స్యకారులకు కూడా మంచి ఆదాయం లభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకం...

## యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి...






**నాగర్ కర్నూల్ జూన్ 8 (స్కైన్యూస్)** ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభలు మూల స్తంభాలను ప్రజలంతా గ్రామసభలకు హాజరై వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని దీని ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు సోమవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అవసరాలను సమస్యలను గ్రామ సభలో ముందుకు వచ్చి తెలియజేయాలని గ్రామసభల తీర్మానం తో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. త్రాగునీరు పారిశుద్ధ్యం రహదారులు వీధి దీపాలు, విద్యా వైద్యం వంటి మౌలిక వసతులను కల్పించేందుకు గ్రామ సభలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని సూచించారు. గ్రామ అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను ప్రణాళికలను రూపొందించి నిధుల మంజూరుతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు క్షేత్రస్థాయిలో సాధ్యమవుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేడు యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం వల్ల జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని యువత అందరికీ ఆదర్శంగా నిలిచి మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా నిషేధించాలని కోరారు. మత్తు పదార్థాలకు డ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండటం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని వాటిని నెరవేర్చుకునేందుకు ముందుకు సాగాలని కోరారు. విద్యార్థులు యువత విద్య ఉపాధి క్రీడలు వ్యక్తిత్వ వికాసం పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. నేడు సమాజంలో సైబర్ నేరాలు సంఖ్య పెరుగుతుందని వాటిని అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక ప్రణాళికల తో ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాలలో యువత శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్ బాబు డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఎంపీడీవో చిన్నమ్మ ఎం పి ఓ రాజు ప్రసన్నకుమార్ గ్రామ కార్యదర్శి అన్వేష్ తో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పుస్తక సరఫరాలో రవాణా సమస్యలు పరిష్కరించాలి...



**నాగర్ కర్నూల్ జూన్ 8( స్కై న్యూస్):**విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని మండల కేంద్రాలకు తరలించడం హర్షనీయమని కానీ మండల కేంద్రం నుండి గ్రామస్థాయిలో పాఠశాలలకు తరలించేందుకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని కూడా పరిష్కరించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రావు ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్య సంవత్సర ప్రారంభంలోనే అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం శుభ పరిణామం అని కానీ అధిక మంది విద్యార్థులు గ్రామాలలో విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు గ్రామ స్థాయిలో రవాణా వ్యవస్థ లేకపోవడం ప్రధాన ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో ఆటోలో తరలించుకో వలసిన పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల ఉపాధ్యాయులకు ఆర్థిక భారం పడుతుందని వివరించారు. కొన్ని గ్రామాలు దూరంగా ఉండటం వల్ల రవాణా సౌకర్యం లేకపోవడంతో సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేక పోతామని తెలిపారు. వెంటనే ఆర్థిక భారం పడకుండా క్షేత్రస్థాయిలో పుస్తకాలను సరఫరా చేయాలని విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు పాఠశాల స్థాయి వరకు పుస్తకాలను సరఫరా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ రమేష్ రవి శేఖర్ అనిల్ కుమార్ రెడ్డి ప్రభాకర్ రఘురాం రెడ్డి వరప్రసాద్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం పెరిగితేనే పర్యావరణ పరిరక్షణ...

**గ్రామసభలో అదనపు కలెక్టర్ మధు మోహన్**



**జోగులాంబ గద్వాల, జూన్8 (స్కై న్యూస్):**పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందని, పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని అదనపు కలెక్టర్ మధు మోహన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సోమవారం గద్వాల మండలం కాకులారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భూగర్భ జలాలను కాపాడుకోగలుగుతామన్నారు. ప్రజలు తమ గృహ సంబంధ తడి, పొడి చెత్తను వేరువేరుగా చేయాలని సూచించారు. ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయరాముడు, ఉప సర్పంచ్ రజాక్, తహసిల్దార్ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ఓటర్లకు అవగాహన అవసరం...

**అన్నదాతలు నానో యూరియా పై దృష్టి సారించాలి.**

**ఫార్మర్ రిజిస్ట్రీతో అర్హులైన రైతులందరికీ సంక్షేమ పథకాలు.**

**ప్రజలు పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత ఇవ్వాలి.**

**గ్రామసభలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**జోగులాంబ గద్వాల, జూన్8 (స్కై న్యూస్):**ఓటరు జాబితాలో తప్పిదాలు లేకుండా, పారదర్శకంగా రూపొందించేందుకు ఉద్దేశించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై ప్రతి ఓటరుకు అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ, వార్డ్ సభల్లో సోమవారం మానవపాడు మండలం బోరవెల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ప్రధానంగా గ్రామసభల్లో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం స్పెషల్ డ్రైవ్ తో ఓటరు జాబితాను తప్పులు లేకుండా రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులు నానో యూరియా పై దృష్టి సారించాలని, సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పొందవచ్చన్నారు. ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అధికారుల అంచనాల మేరకు రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారం పంటలు సాగు చేయాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ తో అర్హులైన రైతులందరికీ వ్యవసాయ సంబంధ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. బిపి, షుగర్, తదితర వ్యాధులు ఉన్న గ్రామస్తులు ప్రభుత్వ వైద్యశాలలు అందించే చికిత్సను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు పారిశుద్యానికి ప్రాధాన్యత నివ్వాలని, గృహ సంబంధ, ఇతర వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలను వినియోగించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామంలో పిచ్చికుక్కల బెడదను నిర్మూలించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పలువురు గ్రామస్తులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వచ్ఛ గ్రామ పంచాయతీ, స్వచ్ఛ తెలంగాణ ఆవశ్యకతపై చిత్రీకరించిన వీడియోను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గ్రామ సర్పంచ్ హరిశ్చంద్రా రెడ్డి, ఉప సర్పంచ్ సీతారాముడు తహసిల్దార్ మన్సూర్ అలీ సిద్ధికి, ఎంపీడీవో రాఘవ, ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి సందీప్, ఏఈఓ నరసింహ, పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల భారతం పట్టేందుకే హైడ్రా...



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవుని సతీష్ మాదిగ.**

**నాగర్ కర్నూల్ జూన్ 8( స్కైన్యూస్)** కబ్జాదారుల కోరల్లో నుండి ప్రభుత్వ భూములను చెరువులను కాపాడడంతోపాటు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్ మాదిగ అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైడ్రా అనేక చెరువులలో నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తూ ప్రధాన రోడ్డుపై ఉన్న నీటి నిల్వల ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటుంటే కొంతమంది రాజకీయ దురుద్దేశకులు ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్ చెడు పనులకు హైడ్రాను వినియోగిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో యదేచ్ఛగా కబ్జాలకు పాల్పడిన వారి దుర్మార్గాలను అరాచకాలను ఎండగట్టేందుకు హైడ్రాను వినియోగిస్తున్నారని ఆయన వివరించారు. నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటూ నిర్మాణాలు చేపట్టడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు విపత్తుల నుండి ప్రజలను కాపాడేందుకు చేపడుతున్న కులగొట్టడాలను ప్రజలు హర్షిస్తుంటే గత ప్రభుత్వానికి చెందిన పాలకులు ముఖ్యమంత్రి పై బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ ప్రభుత్వ భూములను కాపాడడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు

# ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం దారుణం....

**దోషులను గుర్తించి శిక్షించాలి**



**నాగర్ కర్నూల్ జూన్ 8 (స్కై న్యూస్)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహాన్ని నల్గొండ జిల్లా కేంద్రంలో ధ్వసం చేయడం దారుణమని నిందితులను వెంటనే గుర్తించి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి అడాక్ కమిటీ సభ్యులు కొప్పుల రమేష్ డిమాండ్ చేశారు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల నందమూరి తారక రామారావు విగ్రహాన్ని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించడం విచారకరమని పోలీసులు వెంటనే దోషులను శిక్షించకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి ఉమ్మడి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి అవినీతి మచ్చలేని పాలనతో అనేక సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. అట్టడుగు వర్గాలకు కూడు గూడు గుడ్డ కల్పించడమే లక్ష్యంతో పాటు వితంతువులకు వృద్ధులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి సామాన్యులకు రాజకీయ ప్రవేశం కల్పించాలని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడు విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటరమణ నాయకులు కాశన్న సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 11 నుండి పీడీఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు

**నారాయణపేట జూన్ 8: (స్కైన్యూస్)** పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 11 నుంచి14 వరకు ఉట్కూర్ మండలం బిజ్వార్ లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్ తెలిపారు.సోమవారం ఆయన ఉట్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల బలో పేతం, సమకాలీన రాజకీ య-సామాజిక పరిస్థితులపై అవగాహన పెంపొందిం చడం, విద్యార్థి నాయకత్వా న్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నామని ఆయన పేర్కొ న్నారు.దేశంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయ కుండా, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇవ్వడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ శిక్షణ తరగతుల్లో ప్రముఖ ప్రజాస్వామ్య వాదులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, సామాజిక విశ్లేషకులు పాల్గొని వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. చర్చలు, గ్రూప్ స్టడీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల పంచుకోవడం వంటి కార్యక్ర మాలు కూడా నిర్వహించను న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా నాయకులు రమేష్, ఆకాష్,కార్తీక్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## అనంధాఖని హై స్కూల్ పదవ తరగతి ఆణిముత్యాలు

**పదవ తరగతి ఒకటి, రెండు ర్యాంకులు సాధించిన చిన్నారులు**



**కొత్తగూడెం జూన్ 8( స్కై న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఒకటవ, రెండవ ర్యాంకులు సాధించి ప్రభుత్వ పాఠశాలలకే వన్నెతెచ్చి ఉన్నత పాఠశాలకు, తల్లిదండ్రులకు వన్నెతెచ్చిన చిన్నారులు. ఒకటవ ర్యాంకును సాధించిన మామిడి ప్రత్యుష కు 545 మార్కులు వచ్చాయి.రెండవ ర్యాంక్ వచ్చిన పల్లపు కు శ్రీలేఖ 537 మార్కులు సాధించి తోటి విద్యార్థులను సైతం ఆశ్చర్యపరిచారు. సదరు విద్యార్థుల తల్లీ తండ్రులు కూలీపని చేసుకుంట్టూ పిల్లల్ని చదివించుకున్నారు. వీరి కష్టానికి పిల్లలు మంచి మార్కులు సాదిచడంతో హై స్కూల్ యాజమాన్యం వీళ్లని ఎంతో అభినందచింది. ఇరువిరి విద్యార్థినిలు స్కూల్ కీ మంచి పేరు తేవడం తో రిటైర్డ్ ఎంఈఓ ప్రభుదాయల్ ఇద్దరి వీద్యార్థినీలను శాలువాలతో సత్కరించడమే కాకుండా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఇరువురి చిన్నారులను ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 11 నుండి పీడీఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు




**నారాయణపేట జూన్ 8: (స్కైన్యూస్)** పి డి ఎస్ యు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 11 నుంచి14 వరకు ఉట్కూర్ మండలం బిజ్వార్ లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి అజయ్ తెలిపారు.సోమవారం ఆయన ఉట్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల బలో పేతం, సమకాలీన రాజకీ య-సామాజిక పరిస్థితులపై అవగాహన పెంపొందిం చడం, విద్యార్థి నాయకత్వా న్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నామని ఆయన పేర్కొ న్నారు.దేశంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయ కుండా, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం ఇవ్వడం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ శిక్షణ తరగతుల్లో ప్రముఖ ప్రజాస్వామ్య వాదులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, సామాజిక విశ్లేషకులు పాల్గొని వివిధ అంశాలపై తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. చర్చలు, గ్రూప్ స్టడీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల పంచుకోవడం వంటి కార్యక్ర మాలు కూడా నిర్వహించను న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా నాయకులు రమేష్, ఆకాష్,కార్తీక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులను సింగరేణి యాజమాన్యం కట్టుబానిసలుగా చూడటం సరికాదు...

**సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం**

**ఈ 12 ఏళ్ల వద్దుపై యాజ మాన్యం శ్వేతపత్రం విడుదల చేయాలని**

**ఏవైనా ప్రాజెక్టులకు కొమరయ్య, శేషగిరిరావు, విఠల్ రావు పేర్లను పెట్టాలి**

**యాజమాన్యానికి నేడు సమ్మె నోటీస్**

**విలేకరుల సమావేశంలో కూనంనేని**




**కొత్తగూడెం జూన్ 8( స్కై న్యూస్)::** కార్మికుల శ్రమ శక్తితో మనుగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ, అదే సంస్థల్లో అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ప్రభుత్వాలు, యాజమాన్యం కట్టుబానిసకలు కూడటం సరైంది కాదని, కార్మిక సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండురోజులుగా వర్కర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్సమావేశాలు రుద్రంపూర్లో ఆర్సిఓఏ క్లబ్లో జరిగాయి. చివరి రోజు సోమవారం ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేసిన విలేకరుల సమావేశంలో, కూనంనేని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారుబాతులా వాడుకుంటున్నాయని, సంస్థ మనుగడకు పాటుడుతూ ఉత్పత్తిని, ఆదాయాన్ని పెంచే మార్గాలను వదిలిపెట్టి సంస్థలో ఉన్నదాన్నంతా దోచుకుని సంస్థ మూసివేసే దశకు చేరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక యంత్రాల ద్వారా సంస్థ పనులు చేయించి కార్మికులు లేకుండా చేయలనే ఉద్దేశ్యంతో ఉన్నారని చెప్పారు. ఇక్కడ ఇత్పత్తి అయ్యే బొగ్గులో నాణ్యత లేదనే సాకులు చూపుతున్నారని, నాణ్యత, నాణ్యత తక్కువగా ఉన్న బొగ్గును కలిపి అవసరమైన పరిశ్రమలకు విక్రయించేందుకు దృష్టి సారించాలని చెప్పారు. దీనిని సాకుగా చూపి సింగరేణి మనుగడను దెబ్బతీయాలని చూస్తే ఊరుకోమని చెప్పారు. సంస్థ నష్టాల్లో నడుస్తోందంటూ చెబుతున్నారని, ఎవరి వల్ల నష్టాలు వచ్చాయని, ఎందుకు వస్తున్నాయని, దానికి కారణాలు ఎంటో తెల్పాలన్నారు. ఈ 12 ఏక స్వరాష్ట్రంలో గత ఈ ప్రభుత్వంలో వచ్చిన ఆయం లాభాలు మసలవదుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా చోద్యం చూడటం సరైంది కాదన్నారు. సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్న ప్రాజెక్టులకు కార్మిక నేతలు కొమరయ్య, శేషగిరి రావు, విఠల్ రావు పేర్లను పెట్టాలని డిమాండ్ చేశారు. సంస్థలో మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సొంతింటికి రుణసదుపాయాన్ని కల్పించాలని, డిపెండ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిపార్ట్మెంట్ పోస్టులు భర్తీ చేయాలని, సహజన మరణం పొందిన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, 30 డిమాండ్ల సాధనకు గుర్తింపు సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ మేరకు సోమవారం యాజమాన్యానికి సమ్మె నోటీస్ అందిస్తున్నామని, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయకుంటే ఆర్టిసి సమ్మెకు మించిన సమ్మెను చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మిర్యాల రంగయ్య,,కె సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కే నమ్మయ్య, వంగా వెంకట్, వీరస్వామితో పాటు అన్ని ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండో అమెరికన్ ఒప్పందాన్ని రద్దు చేయాలి!

**దేశ వ్యవసాయ రంగాన్ని తీవ్రమైన సంక్షోభంలోకి నేడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు విడనాడాలి!!**

**దిఅఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము డిమాండ్**







**నారాయణపేట జూన్ 8( స్కై న్యూస్)** సోమవారం అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏఐయుకేఎస్ ) జాతీయ మహాసభల పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అధ్యక్షులు సి భగవంతు అధ్యక్షతన ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీను గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, మాట్లాడుతూ భారత ప్రభుత్వం అమెరికా-భారత్ వాణిజ్య అసమాన ఒప్పందం వలన దిగుమతిసుంకాన్ని పూర్తిగా ఎత్తివేసి దేశంలోకి తక్కువ పెట్టుబడితో ఉత్పత్తి అయిన విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు పత్తి, నూనెగింజలు, పప్పు ధాన్యాలు ఇబ్బడి ముబ్బడిగా దిగుమతి చేసుకోవడం వలన దేశంలో వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతింటుందన్నారు. దేశ వ్యవసాయ సంక్షోభానికి ప్రత్యక్షంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కారణమవుతుందన్నారు. రైతు వ్యతిరేక ,కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి అధికారం లోకి రాక ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ కంపెనీలకు వ్యవసాయ ఉత్పాదకాలు కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహార క మందులు, వ్యవసాయక యంత్రాల ధరలు విపరీతంగా పెంచుటకు అనుమతులు ఇవ్వడం వల్ల దేశ రైతాంగానికి తీవ్రమైన భారం పడుతుందన్నారు. పెరిగిన వ్యవసాయ పెట్టుబడుల కనుగోనంగా ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు (మీశా) సమగ్ర ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన స్వామినాథన్ సిఫారసుల మేరకు జ2ం 50% ప్రకారం ధర నిర్ణయించాలన్నారు.అసమానతలతో కూడుకున్న అమెరికా ,భారత్ వాణిజ్య ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి. పెంచిన విత్తనాలు కాంప్లెక్స్ చేరువులు క్రిమిసంహారక మందుల, డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలన్నరు. రైతుల వ్యవసాయ రుణాలు అన్నింటిని మాఫీ చేయాలన్నాన్నారు. మోడీ ప్రభుత్వ రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాపితంగా రైతులు ఐక్యంగా ఉద్యమించాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్ ) జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, జి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి నారాయణ, ఏ రాములు, బాలకృష్ణ, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి కేంచే నారాయణ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, తాయప్ప, చంద్రాములు, ఆనంద్, అంజప్ప, వై రాజు, వెంకటయ్య, , శ్రీకాంత్ ల తోపాటు రైతులు పాల్గొన్నారు

# ప్రమాద నివారణకు ప్రత్యేక దృష్టి...

**అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి**





**నాగర్ కర్నూల్ జూన్ 8( స్కై న్యూస్)** తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాద నివారణ చర్యలను అన్ని శాఖల సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు సోమవారం రోడ్డు భద్రతపై జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర రహదారులతో పాటు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి బ్లాక్ స్పాట్లుగా ప్రకటించినట్లు వివరించారు. ప్రమాదాల తీవ్రత తరచూ దినం వాటి వల్ల విశ్లేషించి ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన భద్రతా చర్యలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రమాదకర మలుపుల కూడళ్ళ వంతెనల సమీపంలో రహదారి వెడల్పు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందేలా సూచిక బోర్డులు దిశ నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక వేగంతో ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రాత్రి వేళలో ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలని పనిచేయని వీధి దీపాలను వెంటనే మరమ్మతులు చేయాలని జారీ చేశారు. పాఠశాలలు కళాశాలలు మార్కెట్ ప్రాంతాలు గ్రామాల సమీపంలో పాదచారుల కోసం జీబ్రా క్రాసింగ్ల రక్షణ కంచెలు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చు అని వివరించారు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీసు శాఖ అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పని చేస్తుందని వివరించారు. కలవకుర్తి హైదరాబాద్ హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారులతోపాటు మహబూబ్నగర్ బిజినపల్లి తిమ్మాజీపేట రహదారులపై గుర్తించిన ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా పండ్లను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టం జరగకుండా గాయాల సంఖ్య తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా అదనపు ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు రెవెన్యూ పోలీస్ అధికారులతో పాటు రోడ్లు భవనాల శాఖ పంచాయతీ రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు

## బాల్యవివాహాలు చట్ట ప్రకారం నేరం

**ఆత్మకూర్ జూన్ 8 (స్కై న్యూస్)**18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లిళ్లు చేయడం చట్ట ప్రకారం నేరం పోలీస్ అధికారి గుప్త తెలిపారు సోమవారం ఆత్మకూరు మండలం కత్తెపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామసభలు నిర్వహించగా గ్రామ సభలో గుప్త పోలీస్ అధికారి ప్రజలకు మరియు గ్రామస్తులకు బాల్య వివాహాల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నఫీన్ బేగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లకు ట్రైనింగ్ కార్యక్రమం



**పాల్వంచ జూన్ 8 (స్కై న్యూస్ ):**పాల్వంచ మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలకు, ఇటీవల బూత్ ఏజెంట్ లుగా నియమించిన బి ఎల్ ఏ లకు ఏఐసీసీ ి టిపిసిసి ల ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లకు ట్రైనింగ్ కార్యక్రమం 10 జూన్ బుధవారం కొత్తగూడెం క్లబ్ నందు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నిర్వహించబడును.?కావున పాల్వంచ చెందిన రూరల్ 1 బూత్ నుండి 33 బూత్ వరకు, టౌన్ 34 బూత్ నుండి 90 వ బూత్ వరకు మొత్తం 90 బూత్ లెవల్ ఏజెంట్లు, పంచాయితీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేటర్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావలసిందిగా కోరుతున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు.

# ప్రభుత్వం కుట్రలను మానుకోవాలి...

**టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్**



**నాగర్ కర్నూల్ జూన్ 8 (స్కైన్యూస్)** పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వాటిని మానుకోకపోతే తిరుగుబాటు తప్పదని టిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె లక్ష్మణ్ నాయక్ అన్నారు రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలు కుదించి నాలుగు వేలకు తగ్గిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ప్రతిపక్ష పార్టీగా తండాలకు గూడాలకు అన్ని గ్రామాలలో పాఠశాలల బలోపేతానికి కృషి చేయడంతో పాటు నూతనంగా పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారని ఇప్పుడు పాఠశాలలను కుదించేందుకు నిర్ణయం ప్రకటించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ పేరుతో ఉన్న పాఠశాలను మూసివేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని ఆరోపించారు. బడ్జెట్లో 15% నిధులు విద్యకు కేటాయిస్తామని ప్రకటించి ప్రస్తుతం పాఠశాలలను మూసివేసే కుట్ర చేయడం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రభుత్వం ప్రైవేటీకరణ కార్పొరేట్ శక్తులకు విద్యను అప్పగించేందుకు అడుగులు వేయడం విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టి లాంటిదని మండిపడ్డారు


## మండుటెండలో ....నిండుకుండలా ఈశ్వర....పరమేశ్వర



**ఆత్మకూరు జూన్ 8(స్కై న్యూస్)** వేసవి నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలతో జలాశయాలు చెరువులు కుంటలు నీరు అడుగంటి పోతుంటే ఆత్మకూరు మండలం రే చింతల గ్రామానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఊక చెట్టు వాగు మాత్రం వలచెక్ డ్యాంలో నీరు లేక బోసిపోతున్నాయి పామాపురం సమీపంలోసమీపంలో భ్రమరాంబ సమేత రామ రామేశ్వర వద్ద ఐదు కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం మాత్రం నిండుకుండలా తలపిస్తుంది ఈవిషయ్యం తన చట్టూ నీటిలో కుర్చున్న ఉన్నదృశ్యాన్ని వార్త తరంగాలు తన కెమెరాలో ఆ చిత్రాన్ని బంధించింది

# కాంచీపురంలో సతీష్ ముదిరాజ్

**కాంచీపురం, (తమిళనాడు.) జూన్ 8(స్పైన్యూస్ )**ముత్తురాజ కుల కమ్యూనిటీ ఫౌండేషన్ ట్రస్ట్, కాంచీపురం ఆధ్వర్యంలో శ్రీ తిరుమంగై ఆళ్వార్ మన్నన్ వంశస్థులైన ముత్తురాజ కుల సభ్యులు ఘనంగా నిర్వహించిన ఆధ్యాత్మిక ఉత్సవం కాంచీపురంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమం తిరుక్కచ్చి నంబి వీధిలోని శ్రీ తిరుమంగై ఆళ్వార్ మండపంలో జరిగింది. ఈ మహోత్సవానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ముదిరాజ్ చరిత్ర పరిశోధకుడు శ్రీ సోనబోయిన సతీష్ ముదిరాజ్ గారిని ప్రత్యేక ఆహ్వానితునిగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవం ముత్తురాజ కుల ఐక్యతను మరియు వారి ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంచి శ్రీ వరదరాజ పెరుమాళ్ స్వామివారు బంగారు గుర్రం వాహనంపై ఊరేగింపుగా మండపానికి విచ్చేసి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులందరూ స్వామివారిని భక్తితో పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీ సతీష్ ముదిరాజ్ గారిని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ సతీష్ ముదిరాజ్ గారు కాంచీపురంలోని పలు పురాతన దేవాలయాలను సందర్శించి, అక్కడి తెలుగు శాసనాలను పరిశీలించారు. అలాగే ముత్తురాజ / ముత్తిరియార్ కులాల సంస్కృతి, సంప్రదాయాలు, వృత్తి జీవన విధానం గురించి స్థానికులతో పరస్పరం చర్చించి కీలక సమాచారం






సేకరించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ముదిరాజ్ రచయిత శ్రీ కె.ఎం.ఎ. సుబ్రమణియన్ గారు పాల్గొని, తమిళనాడులోని ముత్తురాజ కులాల ఆర్థిక స్థితిగతులు, జనాభా, ఆచార వ్యవహారాలపై వివిధ పత్రాలు మరియు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీ డా. పి.ఎ. సత్యనారాయణ -- గౌరవ అధ్యక్షుడు, చెన్నై శ్రీ పి. నందగోపాల్ నాయుడు -- చైర్మన్,బి.కే. పద్మనాభన్ -- కార్యదర్శి,వి. వేణుగోపాల్ నాయుడు -- కోశాధికారి,ఎం. మణి నాయుడు -- జాయింట్ సెక్రటరీ, శ్రీ జి. ఇలంగోవన్ -- న్యాయవాది, చెన్నై,శ్రీ పి. చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!



యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం" కింద రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహార్దశ పట్టనుంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి చిరునామాగా మారింది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దే క్రమంలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు కేంద్ర నిధుల సహకారంతో మరింత భారీ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది.

**ఆధ్యాత్మికతకు ఆధునికత జోడింపు..**

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. వీకెండ్, పండుగల సమయంలో లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్నారు. అయితే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రోడ్లు, పార్కింగ్, వసతి, పర్యాటక సదుపాయాల విస్తరణ అవసరమవుతోంది. ఆలయ పున నిర్మాణ సమయంలోనే ఆలయ సన్నిధిలో ప్రపంచస్థాయి పర్యాటకులకు వసతి కల్పనకు అవసరమైన ఫైవ్ స్టార్ స్థాయి సదుపాయాలతో కాటేజీలు, కన్వెన్షన్ సెంటర్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదించారు. అయితే నిధుల కొరతతో కేవలం ఆలయ పునర్నిర్మాణం, రహదారులు, ల్యాండ్ స్కేప్ గార్డెన్లు మాత్రమే అభివృద్ధి చేశారు. యాదగిరిగుట్టకు వస్తున్న పర్యాటకులకు సరైన వసతి సదుపాయాలు అందుబాటులో లేకుండా పోయాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి, అధికారులతో సమీక్ష సందర్భంగా మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యాలపై చర్చించినప్పటికీ నిధుల కొరత ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం పర్యాటక ప్రాంతాలకు అందించే వడ్డీలేని మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సాయంలో నిధులను రాబట్టాలని భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మూలధనం పెట్టుబడి సాయం పథకంలో రాష్ట్రాల్లోని వివిధ పర్యాటక ప్రాంతాలకు ఆర్థికసాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే విశేష సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్న ప్రాంతాలను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రప్రభుత్వ మూలధన పెట్టుబడి కోసం సహాయ పథకంలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను వడ్డీలేని రుణాలుగా అందిస్తోంది. ఇందుకోసం ఆధ్యాత్మిక విశ్వనగరిగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతోపాటు ఆధునిక దేవాలయంగా ఖ్యాతినొందిన నాగార్జునసాగర్ బుద్ధవనం, ప్రకృతిరమణీయ పచ్చటి కొండలు, గుట్టలతో అడ్వెంచర్ టూరిజంకు ప్రసిద్ధమైన వికారాబాద్ ప్రాంతంలోని అనంతగిరి కొండలను సైతం ఈ పథకంలో నిధుల మంజూరుకు ప్రతిపాదించారు.

**యాదగిరిగుట్టకు రూ.500 కోట్లతో మహా ప్రణాళిక!**

ఈ మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం కింద యాదాద్రి ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ నిధులతో యాదగిరిగుట్టలో ఆధునిక మౌలిక సదుపాయాలు, పర్యాటక ఆకర్షణలు, రవాణా వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత రూ.500 కోట్లతో కొండ చుట్టూ రింగ్ రోడ్లు, ఆధునిక పార్కింగ్ కేంద్రాలు, ఎలక్ట్రిక్ వాహనాల సేవలు, పర్యాటక సమాచార కేంద్రాలు, డిజిటల్ గైడెన్స్ వ్యవస్థలు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి.

**యాదాద్రి చుట్టూ టూరిజం సర్క్యూట్..**

కేవలం ఆలయానికే పరిమితం కాకుండా, యాదాద్రిని కేంద్రంగా చేసుకుని భువనగిరి కోట, సురేంద్రపురి, కొలనుపాక జైన దేవాలయం, పోచంపల్లి వంటి ప్రాంతాలను కలుపుతూ సమగ్ర పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచన కూడా ఉంది. ఇది అమలైతే దేశీయ, విదేశీ పర్యాటకులు ఒకే ప్రాంతంలో ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక అనుభూతులను పొందే అవకాశం ఉంటుంది. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం, నాగార్జునసాగర్ బుద్ధవనం, అనంతగిరి కొండలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పనకు చేపట్టే చర్యలకు సంబంధించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్టును అధికా రులు సిద్ధం చేస్తున్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి నిధులను మంజూరు చేయనుంది. ఈ పథకం మంజూరు అయితే.. తిరుమల, వైష్ణోదేవి తరహాలో యాదాద్రిని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఆలయ నిర్మాణ శైలి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు పర్యాటక మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా ప్రపంచ పటంలో యాదాద్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే సంకల్పం కనిపిస్తోంది.

# 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి ప్రతిపక్ష ఇండి కూటమి సమావేశం సోమవారం దిల్లీలో జరగనుంది. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే ఈ భేటీకి 'ఇండియా జన్ బంధన్' అని నామకరణం చేశారు. ఈ సమావేశానికి 23 రాజకీయ పార్టీలకు చెందిన నేతలు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇతర కారణాలతో కొన్ని పార్టీలు ఈ భేటికి రాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరుకానప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మద్దతు ఉంటుందని సందేశం పంపాయని జైరాం రమేశ్ చెప్పారు. భారత్ లాగే 'ఇండియా జన్ బంధన్' కూడా తన వైవిధ్యాన్ని చాటుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడంపై ఇండి కూటమి సమావేశం కానుంది. జాతీయ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉమ్మడి వ్యూహాలతో ఎలా నిలదీయాలనే అంశంపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చలు జరిపే అవకాశం ఉంది. వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా విపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ఈ భేటీ కీలకం కానుంది.

**'లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ'**

అయితే, ఎక్స్? పోస్టులో జైరాం రమేశ్? ఇంకా కొన్ని



విషయాలను పంచుకున్నారు. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును కాలరాయడంతో పాటు రాజ్యాంగంపై దాడి, విపక్షాలను దర్యాప్తు బృందాలు లక్ష్యంగా చేసుకోవడం వంటి పరిణామాలను ఆయా పార్టీలు ఖండించాయని ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే, కోట్లాది మంది భారతీయుల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తూ, ఎడతెరిపి లేని ధరల పెరుగుదలతో కుటుంబ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ, లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ, పెట్టుబడుల వాతావరణాన్ని నీరుగారుస్తూ, తన విదేశాంగ విధానంతో జాతీయ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలకు పార్టీల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు.

**భేటీకి హాజరుకాని డీఎంకే**

ఇక, ఈ భేటీ విషయానికొస్తే, వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాలేక పోతున్నాయని జైరాం రమేశ్? పేర్కొన్నారు. ఇండి కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. తమిళనాడులో కాంగ్రెస్ 'ద్రోహం' చేసిందని ఆరోపిస్తూ డీఎంకే ఈ సమావేశానికి గైర్హాజరు కానుండగా, కేరళలో వామపక్షాలు బీజేపీతో కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కూటమికి ఆప్? బహిరంగంగానే దూరంగా ఉండగా, ఈ సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే ఇదివరకే నిర్ణయం ప్రకటించింది.

**'ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోంది'**

ఇక, దిల్లీ వేదికగా సోమవారం జరగనున్న ఇండి కూటమి సమావేశంపై సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పందించారు. చాలా కాలం తర్వాత ఇండి కూటమి అధికారిక సమావేశం జరగబోతోందని చెప్పారు. అయితే, దీని ఎజెండా ఏమిటి, సమావేశానికి ఎవరెవరు హాజరవుతారు అనే విషయాలపై స్పష్టత లేదని, కానీ చర్చించాల్సిన అంశాలు మాత్రం చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశం స్పష్టమైన సంకల్పంతో, స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోందని, అలాగే, ఇండి కూటమి ఐక్యంగా ఉందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నంగా ఈ సమావేశం కనిపిస్తోంది. గతంలో కూడా పార్లమెంటు సమావేశాలకు ముందు సంప్రదింపుల కోసం ఇండి కూటమి నాయకత్వం సమావేశమయ్యేది. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీలు సభలో సమన్వయం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించేవి.

# ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధరలు భారీగా పెంచిన నేపథ్యంలో మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. యూపీఏ హయాంలో ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసిన బీజేపీ నేతలు, ఇప్పుడు ఎల్‌పీజీ ధరలు పెరుగుతుంటే, సిలిండర్లు పట్టుకొని రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. "వంటగ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరగడం సామాన్యులను అతలాకుతలం చేసేలా ఉంది. మోదీ ప్రభుత్వం గత 4నెలల్లో గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.89 పెంచింది. ఇక్కడ మాకు 3 ప్రశ్నలు ఉన్నాయి. పశ్చిమాసియా సంక్షోభానికి ప్రతిస్పందనగా 41 దేశాల నుంచి ఇంధన వనరులు దిగుమతి చేసుకుంటున్నామని మోదీ పార్లమెంట్?లో గొప్పలు చెప్పారు. ఇప్పుడు దానికేమైంది గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఎల్?పీజీ కొరత ఎందుకు ఉంది? ఉజ్వల పథకం కింద 2025-26 కాలంలో 5.56 కోట్ల కుటుంబాలకు ఒక్క రీఫిల్ కూడా లభించలేదు. (వాస్తవానికి ఒక్కసారి చేశారు). వీరిలో 3.30 కోట్ల కుటుంబాలు ఒక్క సిలిండర్ కూడా రీఫిల్ చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితి పశ్చిమాసియా సంక్షోభానికి ముందే ఉంది. ఇది మోదీ సర్కార్ లాభార్జన ఫలితం కాదా యూపీఏ హయాంలో మోదీ, బీజేపీ నేతలు ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసేవారు. కానీ గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఎల్?పీజీ ధరలను రూ.530 పెంచిన మాట వాస్తవం కాదా మరి ఇప్పుడు బీజేపీ నేతలు గ్యాస్? సిలిండర్లుతో రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదు" మరోవైపు, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) భారీ లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ, ఎల్‌పీజీ ధరలను పదేపదే ఎందుకు పెంచుతున్నారని కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మూడు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు కలిసి 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.77,280.65 కోట్ల మేర లాభపడ్డాయి. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 130 శాతం అధికం. 2025-26 నాలుగో త్రైమాసికంలో ఈ మూడు కంపెనీలు రూ.19,470 కోట్ల లాభాలను పొందాయి. గతేడాది ఇదే కాలంతో పోల్చితే, వాటి లాభం 40 శాతం మేర పెరిగింది. ఈ విధంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీ లాభాలు గడిస్తున్నప్పటికీ, పదే పదే వంట గ్యాస్ సిలిండర్? ధరలను గుట్టుచప్పుడు కాకుండా ఎందుకు పెంచుతున్నారు 2026 మార్చి 7న వంట గ్యాస్ సిలిండర్? ధరను రూ.60 పెంచిన మీరు, ఇప్పుడు మరో రూ.29 పెంచారు. ఒకవైపు చమురు కంపెనీలు లాభాల్లో మునుగుతుంటే, ప్రజలు మాత్రం ఈ క్రూరమైన ధరల విధానం కింద నలిగిపోతున్నారు. ఇదేనా మీ పాలన"

**పౌరులను రక్షించలేకపోతున్న విశ్వగురు!**

ఎల్?పీజీ ధరల పెంచిన నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేసింది. మోదీ ప్రభుత్వం పెరుగుతున్న ధరల భారాన్ని సామాన్యులపైకి నెడుతూ, సంపన్నులను మాత్రం ఏమీ చేయకుండా వదిలేస్తోందని ఆరోపించింది. "ఎల్?పీజీ సిలిండర్ ధర మరో రూ.29 పెరిగింది. ఇదే బీజేపీ మోడల్?. అంతర్జాతీయ సంక్షోభాలు తలెత్తినప్పుడు పేదలు ఆందోళన చెందుతూనే ఉంటారు. ధనవంతులు మాత్రం మరింత వృద్ధి చెందుతుంటారు. 'విశ్వగురువు' అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం తన సొంత పౌరులను పదేపదే వచ్చే ధరల షాక్? నుంచి రక్షించలేకపోతోంది." ప్రతిపక్షాలు ఎల్‌పీజీ ధరల పెంపుపై విమర్శలు చేస్తుండగా, ప్రభుత్వ వాదన మాత్రం భిన్నంగా ఉంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎల్?పీజీ ధరలు భారీగా పెరిగినప్పటికీ, భారతీయులు మాత్రం ఇతర దేశాలతో పోల్చితే అత్యంత తక్కువ ధరలకే వంట గ్యాస్? పొందుతున్నారని కేంద్రం పేర్కొంది. పొరుగుదేశాలైన పాక్, నేపాల్, బంగ్లాదేశ్?, శ్రీలంకల్లో ఉన్న ధరల కంటే మన దేశంలో చాలా తక్కువ ధరకే ఈ వంట గ్యాస్ లభిస్తోందని స్పష్టం చేసింది. అంతేకాదు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా లాంటి అభివృద్ధి చెందిన దేశాల కంటే కూడా ఈ ధరలు తక్కువేనని తెలిపింది. ఈ సంక్షోభ సమయంలో హర్మూజ్? జలసంధి ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ఇంధన రవాణాను కొనసాగించగలిగిన కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని, అందువల్లే దేశంలో ఎల్?పీజీ, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా చూసుకోగలిగామని పేర్కొంది.

**పీఎంయూవై సంగతేంటి?**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులు ప్రతి రీఫిల్?పై రూ.300 సబ్సిడీ పొందుతారు. ఈ సబ్సిడీపోగా వారు వంటగ్యాస్ సిలిండర్?? కోసం రూ.642 చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ సబ్సిడీ గతేడాది ప్రకటించినట్లు ఏడాదికి 9 రీఫిల్?లకు కాకుండా, ఇప్పుడు మొదటి 4 రీఫిల్?లకు మాత్రమే పరిమితం చేశారు. కాగా, తాజా ధరల పెంపునకు ముందు, విక్రయించే ప్రతి ఎల్?పీజీ సిలిండర్?పై చమురు కంపనీలు దాదాపు రూ.703 నష్టపోతున్నట్లు అంచనా.

## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

దేశంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో అత్యంత సరసమైన ధరకు అందుబాటులో ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారతీయ వినియోగదారులకు గ్యాస్ చాలా తక్కువ ధరకు అందుతోందని వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఎల్?పీజీ ధరలు భారీగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వివరించింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగినప్పటికీ దేశీయ వినియోగదారులపై పూర్తి భారం మోపడం లేదని కేంద్రం పేర్కొంది. దిల్లీలో సాధారణ వినియోగదారుడు ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్‌కు రూ.942 చెల్లిస్తున్నప్పటికీ, మార్కెట్ ఆధారిత వాస్తవ ధరతో పోలిస్తే దాదాపు రూ.700 తక్కువగా ఉందని తెలిపింది. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు భరిస్తున్నాయని వెల్లడించింది. 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం రూ.1,600కు మించి ఉందని తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులకు ప్రతి సిలిండర్‌పై రూ.300 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సంవత్సరానికి తొలి నాలుగు రీఫిల్లుల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుందని పేర్కొంది. ఈ సబ్సిడీ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేసింది.

**ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే తక్కువ ధరలు**

భారత్‌లో గృహ వినియోగ సిలిండర్ ధరలు పొరుగు దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. పాకిస్థాన్‌లో సిలిండర్ ధర రూ.1,046, నేపాల్‌లో రూ.1,207, బంగ్లాదేశ్‌లో రూ.1,225, శ్రీలంకలో రూ.1,241గా ఉండగా, అమెరికాలో రూ.1,755, ఆస్ట్రేలియాలో రూ.1,765, కెనడాలో రూ.2,411 వరకు ఉన్నట్లు వివరించింది. వినియోగదారులు ఇంధన పొదుపు పద్ధతులను అనుసరించి సబ్సిడీ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ గణాంకాలు భారతీయ కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ప్రతిబింబిస్తున్నాయని కేంద్రం పేర్కొంది.

**పెరిగిన అండర్‌రికవరీ**

గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి గృహ వినియోగ ఎల్?పీజీపై మొత్తం అండర్ రికవరీ రూ.60 వేల కోట్లకు చేరిందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు సంవత్సరం ఇది రూ.41,338 కోట్లుగా ఉండేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు పరిహారంగా కేంద్ర మంత్రివర్గం రూ.30 వేల కోట్ల మద్దతును ఆమోదించినట్లు వివరించింది. పశ్చిమాసియా సంక్షోభం సమయంలో కూడా దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. దేశీయ ఎల్?పీజీ ఉత్పత్తిని 32,000 నుంచి 52,000 మెట్రిక్ టన్నులకు పెంచినట్లు పేర్కొంది. అలాగే అమెరికా, కెనడా, అల్జీరియా వంటి ప్రత్యామ్నాయ దేశాల నుంచి కూడా సరఫరా వనరులను విస్తరించినట్లు వెల్లడించింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి ప్రాధాన్య రంగాలకు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

**హర్మూజ్ సంక్షోభం ప్రభావం**

భారత్ అవసరమైన ఎల్?పీజీలో దాదాపు 60 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. దిగుమతి వ్యయం ప్రధానంగా సౌదీ అరాంకో ప్రకటించే సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్ (సీపీ) ఆధారంగా నిర్ణయిస్తారు. ఫిబ్రవరి 2026లో టన్ను ఎల్?పీజీ ధర 543 డాలర్లుగా ఉండగా, హర్మూజ్ జలసంధి అంతరాయాల అనంతరం ఏప్రిల్‌లో అది 775 డాలర్లకు చేరింది. ప్రస్తుతం జూన్ నాటికి టన్నుకు 790 డాలర్ల స్థాయికి పెరిగింది. అంటే నాలుగు నెలల్లోనే సుమారు 46 శాతం పెరుగుదల నమోదైంది.

## బిజినెస్

### భారత్‌లో కొత్త ట్యాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!




వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగునీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్-టు-సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది. గ్రీన్ ఎస్ఎమ్ లిమోలో కెమెరాలు, ఏఐ బేస్డ్ ఫీచర్స్ మాత్రమే కాకుండా.. డ్రైవర్లు, ప్రయాణీకులిద్దరి కోసం ఎమర్జెన్సీ సపోర్ట్ బటన్స్ ఉంటాయి. కాగా.. కంపెనీ తమ డ్రైవర్లకు ఎలక్ట్రిక్ వాహన నిర్వహణ, రహదారి భద్రత, కస్టమర్ సర్వీస్‌లో శిక్షణ ఇస్తామని కూడా పేర్కొంది. భారతదేశంలోని వినియోగదారులు యాప్ స్టోర్, గూగుల్ ప్లే రెండింటిలోనూ లభించే గ్రీన్ ఎస్ఎమ్ యాప్ ద్వారా గ్రీన్ ఎస్ఎమ్ లిమో రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు.

### రూ.6,000 కోట్ల డీల్
### ఐనాక్స్ క్లీన్ చేతికి వేనా ఎనర్జీ

**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ కంపెనీ ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ తాజాగా వేనా ఎనర్జీ ఇండియా కొనుగోలుకి ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా 6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను సొంతం చేసుకోనుంది. సంబంధిత వర్గాల అంచనా ప్రకారం ఒప్పందం విలువ రూ. 6,000 కోట్లుకాగా.. వేనా ప్రస్తుతం 1.2 గిగావాట్ల నిర్వహణలోని ఇంధన




ఆస్తులతోపాటు.. త్వరలో ప్రారంభంకానున్న చివరి దశ అభివృద్ధిలోని 1.8 గిగావాట్ల ప్రాజెక్టులను కలిగి ఉంది. వీటికి జతగా మరో 3 గిగావాట్ల అభివృద్ధి దశ ప్రాజెక్టులు సైతం ఉన్నట్లు ఐనాక్స్ క్లీన్ వెల్లడించింది. అంతేకాకుండా విద్యుత్ కొనుగోలుకి సోలార్ ఎస్ఈసీఐ, గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ తదితర వా ణిజ్య, పారిశ్రామిక క్లయింట్లుసహా.. ప్రభుత్వ రంగ పంపిణీ సంస్థలతో ఒప్పందాలను కలిగి ఉంది.

# స్టాక్ మార్కెట్ల చరిత్రలో మరో భారీ స్కాం..
## రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ 15 లక్షల కోట్ల మోసం!

**ముంబై/బెంగళూరు :** బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన బడా కంపెనీల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఈ సంస్థలో ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆర్థిక అవకతవకలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా, సెబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈ స్కామ్.. నిజమేనని తేలితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో చోటుచేసుకున్న భారీ మోసాల్లో ఇది కూడా ఒకటి అవుతుంది.

**ఇదీ సంగతి..**

2024 మార్చిలో సెబీకి ఓ వాటాదారుడి నుంచి ఫిర్యాదు అందింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ నుంచి గత కొన్నేండ్లుగా తప్పుడు ఆదాయ ప్రకటనలు వస్తున్నాయన్నది దాని సారాంశం. ఈ క్రమంలోనే సెబీ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లను నిర్వహించింది. ఇందులో భాగంగానే బుధవారం ఇందుకు సంబంధించి 109 పేజీల మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది. అందులో 2020-21 నుంచి 2024-25 మధ్య సంస్థ ప్రకటించిన ఆర్థిక వివరాలకు, వాస్తవ గణాంకాలకు భారీగా తేడాలున్నట్టు పేర్కొన్నది. కంపెనీ చూపిన ఏకీకృత ఆదాయాల్లో 97-99 శాతం విదేశాల నుంచే వచ్చినట్టున్నది. ఈ నేపథ్యంలోనే స్విట్జర్లాండ్‌లోని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అనుబంధ సంస్థ వాల్కంబీ పేరును ప్రస్తావించింది. అయితే ఆడిటర్లు ఈ సంస్థ ఆదాయం రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చెప్పినట్టుగా లేదని గుర్తించారని సెబీ స్పష్టం చేసింది. ఇక 2020-21, 2024-25 మధ్య రూ.15.18 లక్షల కోట్ల ఏకీకృత ఆదాయాన్ని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో రూ.15,15,385 కోట్లు (99.8 శాతం) వాల్కంబీ వంటి విదేశీ అనుబంధ సంస్థల నుంచే పొందినట్టు పేర్కొన్నది. కానీ సెబీ దర్యాప్తులో అది అవాస్తవం అని తేలింది. ఇదిలావుంటే రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్, ఎండీ రాజేశ్ మెహెతా.. సెబీ రిజిస్టర్డ్ బ్రోకరైన అఫ్లూయెన్స్ షేర్స్ అండ్ స్టాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిపిన లావాదేవీలూ ఉత్తవేనని తెలుస్తున్నది. అఫ్లూయెన్స్ ద్వారా మెహెతా.. రూ.11,487 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను అమ్మారని, అలాగే రూ.11,488 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను కొన్నారని చూపించారు. అయితే ఈ క్రయవిక్రయాలను అఫ్లూయెన్స్ ఖండించింది. సెబీ దర్యాప్తు అధికారులకు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అసలు తమ కస్టమరే కాదని అఫ్లూయెన్స్ తెలిపింది. కాగా, ఈ దర్యాప్తులో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తమకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని సెబీ అంటున్నది. కస్టమర్ల పూర్తి రికార్డులు, వ్యాపారుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక స్టేట్‌మెంట్ల వంటి కీలక డాక్యుమెంట్లను ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపు సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలకు మెహెతాను అనుమతించవద్దని సెబీ ఆదేశించింది. అలాగే తమ దర్యాప్తునకు సహకరించాలని, కోరిన పత్రాలను అందజేయాలని కూడా సూచించింది.




రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కుంభకోణం ఆరోపణలతో గురువారం ట్రేడింగ్‌లో ఆ సంస్థ షేర్లు భారీగా నష్టపోయాయి. మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాలకు దిగడంతో ఏకంగా 5 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో 4.99 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈలో రూ.104.65 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.103.92 వద్ద ముగిశాయి. దీంతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.162.38 కోట్లు ఆవిరైపోయి రూ.3,089.90 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఈ దెబ్బకు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, దేశీయ అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ షేర్లూ పడిపోయాయి. ఈ ఏడాది మార్చినాటికి రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఎల్ఐసీ వాటా 10.80 శాతంగా ఉన్నది. నిజానికి మూడేండ్ల క్రిందటి నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో వాటాలను తగ్గించుకుంటూపోతున్నారు. 2023 మార్చిలో 17.60 శాతంగా ఉంటే, 2026 మార్చిలో 14.26 శాతానికి వాటాలు తగ్గాయి. కానీ ఎల్ఐసీ మాత్రం అలాగే ఉంచుతూ వస్తున్నది. నష్టాలు వాటిల్లుతున్నా ఉపసంహరణలకు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో కంపెనీలో ఎల్ఐసీ వాటా విలువ రూ.637 కోట్లుగా ఉంటే.. ఇప్పుడది దాదాపు రూ.347 కోట్లే మరి. ఈ క్రమంలోనే గురువారం కంపెనీ షేర్ వాల్యూ ఎన్ఎస్ఈలో 0.84 శాతం తగ్గి రూ.399.50 వద్ద నిలిచింది. బీఎస్ఈలో 0.97 శాతం నష్టంతో రూ.398. 50గా ఉన్నది.

**ఎవరీ రాజేశ్ మెహెతా..?**

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రాజేశ్ మెహెతా 1964, జూన్ 20న బెంగళూరులో జన్మించారు. చిన్నతనం నుంచే తండ్రి నగల వ్యాపారంపై ఆసక్తి పెంచుకున్న మెహెతా.. పెద్దయ్యాక ఆ దిశగానే అడుగులు వేశారు. సోదరుడు ప్రశాంత్‌తో కలిసి రూ.1,200 రుణంతో ఓ వెండి నగల సంస్థను ప్రారంభించారు. తొలుత దక్షిణ భారతంలో విస్తరించి, ఆ తర్వాత గుజరాత్, ముంబై వంటి మార్కెట్లలోకీ ప్రవేశించారు. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనర్లుగా, ఆభరణాల ఎగుమతిదారులుగా ఎదిగారు. ఇక 1995లో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించింది. రూ.100 కోట్లకుపైగా నిధులను సమీకరించి.. రిఫైనింగ్, తయారీ, రిటైలింగ్ రంగాల్లో సంస్థ బలపడింది. 2015లో స్విట్జర్లాండ్‌కు చెందిన బంగారం, తదితర అతి విలువైన లోహాల రిఫైనరీ సంస్థ వాల్కంబీని రూ.3,831.6 కోట్ల (400 మిలియన్ డాలర్లు)కు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కొన్నది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లోనూ విస్తరించింది.

**తప్పు చేయలేదు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్**

సెబీ ఆరోపణలను రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ఖండించింది. తాము ప్రకటించిన అన్ని ఆర్థిక వివరాలు సరైనవేనని, వాటిని ఎక్కువగా చూపలేదని స్పష్టం చేసింది. సమాచారం లోపం వల్లే సెబీకి కంపెనీకి మధ్య ఈ గందరగోళం నెలకొన్నదన్నది. అన్నింటిపైనా సెబీకి స్పష్టత ఇచ్చే పనిలోనే ఉన్నామన్న రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. కోరిన, కావాల్సిన డాక్యుమెంట్లను అందిస్తున్నామని వెల్లడించింది. ఓ ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌తో కంపెనీ సీఎండీ రాజేశ్ మెహెతా మాట్లాడుతూ.. 'ఆదాయం, స్థూల లాభం విషయంలో సెబీ దర్యాప్తు అధికారులు తికమకపడ్డారు. రూ.15.15 లక్షల కోట్లు మేము పేర్కొన్న ఐదేండ్లలో ఆర్జించిన అసలు ఆదాయమే. అలాగే అఫ్లూయెన్స్‌తో జరిపిన లావాదేవీలూ నిజమే. ఈ సమాచారాన్ని సెబీకి అందజేశాం. కాబట్టి ఆర్థిక అవకతవకలకు అవకాశమే లేదు. సెబీకి ఉన్న అన్ని సందేహాలను తీర్చుతాం' అన్నారు.

# ఆసీస్‌పై సిరీస్ విజయం..
# పాక్ క్రికెటర్‌కు బంపరాఫర్!

ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ విజయంతో పాకిస్తాన్ జట్టు జోష్‌లో ఉంది. అయితే సిరీస్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఆ జట్టు ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌ను అదృష్టం తలుపుతట్టింది. ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభం కానున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్) తొలి ఎడిషన్‌లో షాదాబ్ ఖాన్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. తద్వారా యూరోప్ టీ20 క్రికెట్ లీగ్‌లో ఆడనున్న తొలి పాక్ క్రికెటర్‌గా షాదాబ్ ఖాన్ నిలవనున్నాడు. ఇక ఈటీపీఎల్ టోర్నీలో షాదాబ్ ఖాన్ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ రాకర్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కాగా ఈ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ ఫ్రాంచైజీని మాజీ న్యూజిలాండ్ క్రికెటర్లు కైల్‌మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్‌లు సొంతం చేసుకున్నారు. ఈ జట్టుకు మిచెల్ సాంట్నర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. టామ్ బ్రూస్, టామ్ కరన్, జేజే స్మట్స్, ఆండ్రీ గౌస్‌తో కలిసి షాదాబ్ ఖాన్ ఆడనున్నాడు. కాగా ఎడిన్‌బర్గ్ మంచి ధరకే షాదాబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. టీ20 క్రికెట్‌లో ఈ పాకిస్తాన్ క్రికెటర్‌కు మంచి డిమాండ్ ఉంది. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో (పీఎస్ఎల్) ఇస్లామాబాద్ యునైటెడ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాదాబ్ ఆ జట్టుకు మూడు పీఎస్ఎల్ టైటిల్స్ అందించడం విశేషం. పీఎస్ఎల్, బీబీఎల్, సీపీఎల్, బీపీఎల్, హండ్రెడ్ టోర్నీ కలిపి 350కి పైగా మ్యాచ్‌లాడిన షాదాబ్‌ఖాన్ 3,915 పరుగులు సాధించాడు. పాకిస్తాన్ తరఫున 124 టీ20ల్లో 1009 పరుగులు చేయడంతో పాటు 123 వికెట్లు పడగొట్టాడు. యూరోప్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించే దిశగా స్కాట్లాండ్,



ఐర్లాండ్, నెదర్లాండ్స్‌లోని స్థానిక క్రికెటర్లకు అవకాశాలు ఇచ్చేందుకు యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ పేరిట కొత్త టోర్నీని తీసుకొచ్చింది. యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌కు బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ కో-ఓనర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌లో చాలా మంది మాజీ క్రికెటర్లు, ప్రస్తుత క్రికెటర్లు కలిపి ఆయా ఫ్రాంచైజీలను కొనుగోలు చేశారు. కైల్ మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్ (ఎడిన్‌బర్గ్ క్యాసిల్), రాహుల్ ద్రవిడ్ (డబ్లిన్ గార్డియన్స్), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (ఐరిష్ వోల్వ్స్), స్టీవ్ వా (ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్), జాంటీ రోడ్స్, ఫాఫ్ డుప్లెసిస్, హెన్రిచ్ క్లాసెన్ (రోటర్‌డామ్ డాకర్స్)కు ఓనర్లుగా ఉన్నారు. ఈటీపీఎల్-2026 టోర్నీ ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ వేదికగా జరగనుంది.

## స్పోర్ట్స్

### శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో



**రోమ్:** శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు. శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆండ్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు.అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు. తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.

### 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను ఓడించిన ప్రజ్ఞానంద

**ఓస్లో:** నార్వే చెస్ టోర్నీలో భారతీయ ప్లేయర్ ఆర్ ప్రజ్ఞానంద దూసుకెళ్తున్నాడు. ఆ టోర్నీలో ప్రస్తుతం అతను రెండో స్థానంలో నిలిచాడు. అయితే వరల్డ్ చాంపియన్, మరో భారత ఆటగాడు డీ గుకేశ్‌పై అద్భుతమైన విజయాన్ని ప్రజ్ఞానంద నమోదు చేశాడు. కీలకమైన మ్యాచ్‌లో కేవలం 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను మట్టికరిపించాడు. రెండు రో?జుల క్రితమే గుకేశ్ తన 20వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. అయితే ఈ విక్టరీ ప్రజ్ఞానందకు ప్రతీకార విజయం అవుతుంది. ఈ టోర్నీలోనే నాలుగవ రౌండ్‌లో గుకేశ్ చేతిలో ప్రజ్ఞానంద ఓడిపోయారు. గుకేశ్‌పై గెలుపుతో టైటిల్ రేసుకు ప్రజ్ఞానంద చేరువయ్యారు. వరుసగా మూడు విక్టరీలతో మళ్లీ ఊపందుకున్నాడు. మూడు రోజుల క్రితం





వెనుకబడ్డ నేను ఇప్పుడు టైటిల్ రేసులో ఉన్నట్లు ప్రజ్ఞానంద తెలిపారు. గత ఏడాది నార్వే చెస్ టోర్నీలో గుకేశ్, కార్ల్‌సన్ మధ్య తీవ్ర పోటీ ఉండే. అయితే ఈ ఏడాది కార్ల్‌సన్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. గుకేశ్‌కు 8 పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో వెస్లే అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 15.5 పాయింట్లతో దూసుకెళు_న్నాడు. ప్రజ్ఞానంద 15 పాయింట్లతో టైట్ ఫైట్ ఇస్తున్నాడు. ఇక మూడవ స్థానంలో 14.5 పాయింట్లతో అలిరెజా ఫిరౌజా ఉన్నారు.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శివాజీ టీషర్ట్ వేసుకుని చిక్కుల్లో పడ్డ రితేష్ దేశ్‌ముఖ్.. నెటిజన్ల ఆగ్రహంతో క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ఉన్న టీషర్ట్ వేసుకోవడం వల్ల తలెత్తిన వివాదంపై సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇటీవల రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ముద్రించి ఉన్న ఒక టీషర్ట్‌ను ధరించగా, దానికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే దీనిపై శివాజీ మహారాజ్ అనుచరులు, మరాఠా సంఘాలు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శివాజీ మహారాజ్ వంటి మహోన్నత వ్యక్తి చిత్రాన్ని టీషర్ట్‌లపై ముద్రించి ధరించడం ఆయనను అవమానించడమేనని, ఇది మరాఠా ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసిందని వారు మండిపడ్డారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడంతో నటుడు రితేష్ దేశ్‌ముఖ్ వెంటనే స్పందించి, తన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే తనకు ఎనలేని గౌరవమని, ఆయన ఎప్పుడూ తన గుండెల్లోనే ఉంటారని రితేష్ పేర్కొన్నారు. ఆ టీషర్ట్ వేసుకోవడం వెనుక ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని, కేవలం తనకున్న అభిమానాన్ని చాటుకోవడానికే అలా చేశానని ఆయన వివరించారు. అయినప్పటికీ దీని వల్ల శివాజీ మహారాజ్ ప్రేమికులు మరియు అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని తనకు తెలిసిందని, అందుకే తాను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని రితేష్ మరాఠీ, హిందీ భాషల్లో ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు.




# నిర్మాతగా మారిన నాగచైతన్య..

## నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'

అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా నాగచైతన్య స్పందిస్తూ, దూత సెకండ్ చాప్టర్‌లో అడుగుపెట్టడం, అలాగే నిర్మాతగా తన మొదటి అడుగు పడటం చాలా సంతోషంగా ఉందని, ఇదొక శుభపరిణామమని, ఇకపై మరింత మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. మొదటి సీజన్‌ను మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.

# హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**డీఎస్పీ లింగయ్య**



**నారాయణపేట జూన్ 8: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి ముగ్గు రు నిందితులను అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ శ్రీ నల్లపు లింగయ్య ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు.తేదీ 03.06.2026న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మరికల్ మండల కేంద్రానికి చెందిన బోడి రాజు (44)ను నిందితులు అల్లెం నాగరాజు, సిరిగిరి భాను ప్రకాష్, ఆనంపల్లి భాస్కర్‌లు ముందస్తు పథకం ప్రకారం తమ వెంట తీసుకెళ్లారు.మృతుడు బోడి రాజు పేరుపై సుమారు రూ.50 లక్షల విలువైన జీవిత బీమా (ఇన్సూరెన్స్) పాలసీ ఉండటంతో, ఆ డబ్బును పొందాలనే ఉద్దేశంతో నిందితులు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పథకం ప్రకారం మృతుడికి అధికంగా మద్యం తాగించి సామన్‌పల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ కట్టెలు మరియు రాళ్లతో దాడి చేసి హత్య చేశారు.అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా గాయపడిన బోడి రాజును భాను ప్రకాష్‌కు చెందిన కారులో హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.తదుపరి నిందితులు మృతుడి కుటుం బ సభ్యులకు ఫోన్ చేసి, దండు చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ మర ణించినట్లు తప్పుడు సమాచారం అందించారు. ఈ మేరకు తేదీ 04.06.2026న మృతుడి కుటుంబ సభ్యులు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాద మరణంగా ఫిర్యాదు చేశారు.దర్యాప్తులో భాగంగా మక్తల్ ఎస్సై రాజు వాహన దారుడైన సిరిగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, దండు చౌరస్తా వద్ద ఎటు వంటి రోడ్డు ప్రమాదం జర గలేదని తేలింది. దీంతో నిందితులను లోతుగా విచా రించగా హత్య కుట్ర వెలుగు లోకి వచ్చింది.దర్యాప్తులో భాగంగా అట్టి కారు డ్రైవర్ భాను ప్రకాష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా హత్య చేసింది తమే అని అంగీకరిం చడం జరిగింది.వారి నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు: ఒక కియా సోనెట్ కారు టీఎస్. యూ 08 ఎ+ 5543

**ఆయుధంగా ఉపయోగించిన రాయి, కట్టే నిందితుల వివరాలు**

ఎ 1:అల్లెం నాగరాజు వయస్సు:33, ఎ 2:భాను ప్రకాష్ వయస్సు: 26 గుడిగండ్ల గ్రామం,

ఎ 3:ఆనంపల్లి భాస్కర్ వయస్సు 30 కులం: ఆనంపల్లి

మరణించిన వ్యక్తి

బోడి రాజు వయస్సు: 44 ముదిరాజ్,

ఈ కేసులో అల్లెం నాగరాజు (33), సిరిగిరి భాను ప్రకాష్ (26), ఆనంపల్లి భాస్కర్ (30)లను అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.కేసును వేగంగా ఛేదించి వాస్తవాలను వెలికితీసిన మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై రాజు, ఎ ఎస్సై శంకరయ్య కానిస్టేబుల్ అశోక్, నరేష్, శ్రీకాంత్ దర్యాప్తు బృందంలోని పోలీసు అధికారులను, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# రాకేష్ రెడ్డి ఈ క్లాస్ యాప్ ని ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు...

**లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**విద్యార్థులకు,నిరుద్యోగులకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది**

**మంచి విజన్ ఉన్న నాయకుడు రాకేష్ రెడ్డి**



**కొత్తగూడెం జూన్ 8 (స్కై న్యూస్ ):**చక్రవర్తి ఈ – క్లాస్రూమ్ భాగస్వామ్యంతో రూపొందించిన రాకేష్ రెడ్డి ఈ – క్లాస్ అప్ లాంచ్ కార్యక్రమం కొత్తగూడెం క్లబ్,రైటర్ బస్తీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు జిల్లా నాయకులతో కలిసి పాల్గొని ఆప్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని.ఈ యాప్ ను రూపొందించిన చక్రవర్తి ఈ – క్లాస్రూమ్ వారికి కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాకేష్ రెడ్డి కి జిల్లా యువత తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఎలాంటి పదవులు లేకుండానే రాకేష్ రెడ్డి యువతకోసం ఇంత పని చేస్తున్నారు అంటే..భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే మరింత బలంగా నిలబడుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బోయినపల్లి సుధాకర్ రావు,దారా బాబు, సర్పంచ్లు ప్రవీణ్ ప్రకాశ్, కోడెం కృష్ణవేణి,శ్రవణ్,జూపల్లి రమణరావు,సంక ప్రసాద్,కాసాని చంద్ర మోహన్,డా.భుక్యా ప్రసాద్,నల్లమోతు వెంకట నారాయణ,జూజరపు శ్రీరామ్ మూర్తి,కలపాల బాబురావు,తగరం జగన్నాథం,సంపూర్ణ,భూపతి శ్రీను, లక్ష్మణ్ రావు,చాలా రాంబాబు,పుల్లారావు,మండవ సత్య,సురేష్ రెడ్డి,మద్దెల నరసింహ రావు,గోపినాథ్, చిన్నా రెడ్డి,వడ్డే సత్యం,వడ్డేపల్లి వెంటకేశ్వరరావు, పానుగంటి రాహుల్,శ్రీను,ఆంజనేయులు,తగరం హరి,ఆనంద్,బన్ను,అమీర్,ధర్మ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూపీ హెచ్ సి రామవరం లో అవగాహన కార్యక్రమం

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే డాక్టర్ తుకారాం రాథోడ్ డి ఎం హెచ్ ఓ





**కొత్తగూడెం జూన్ 8 (స్కై న్యూస్ ):**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూపీ హెచ్ సి రామవరం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా మన ఆరోగ్యం మన చేతుల్లోనే" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ ప్రజారోగ్యంపై విస్తృత అవగాహన కల్పించారు. డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవనశైలి అనేవి సమాజ ఆరోగ్యానికి అత్యంత కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ఆరోగ్య దినోత్సవాల ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించారు, వాటిలో:ప్రపంచ పర్యావరణ దినోత్సవం.ప్రపంచ మెదడు కణితులు దినోత్సవం ప్రపంచ సముద్రాల దినోత్సవంఅలాగే ద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మలేరియా మంత్ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని, కూలర్లు, కుండ పెంకులు, ఫ్రిజ్ , టైర్లు , కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ కవర్లు, రోళ్ళు , ఖాళీ సీసాలు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బులు, పూల కుండీలు మొదలగు వాటిలో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు పెరిగే అవకాశం ఉంటుంది , దోమ కాటువలన మలేరియా ,డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు ,మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు చిన్న దోమ కాటు వలన ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని ఇంటి పరిసర ప్రాంతాల్లో పనికిరాని వస్తువులను తీసివేయాలని నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, నీటి గుంటలలో కిరోసిన్ , బండి ఆయిల్ మొదలైనవి వేసుకోనుట ద్వారా దోమ పిల్లలు పెరగకుండా నివారించవచ్చని తెలియజేశారు , వర్షాకాలంలో నీరు నిలువ లేకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలియజేశారు , ఆంటీ డయేరియా మంత్ బాగంగా ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు, మరుగుదొడ్లను వాడిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పాలిచ్చే తల్లులు వంట చేసే వారు చేతులను శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు , చేతి గోర్లను తరచుగా కత్తిరించుకోవాలని నోటిలో పెట్టి కత్తిరించడం మానుకోవాలని తెలియజేశారు, చేతుల శుభ్రం లేకపోవడం వలన అనేక అంటూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఎవరికైనా డయేరియా లక్షణాలు కల్పించినట్లయితే జింక్ మరియు ఓఆర్ఎస్ పాకెట్స్ అందించి దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సదుపాయం తీసుకోవాలని తెలియజేశారు , 14 సంవత్సరాల వయసు కిశోర బాలికలకు ఎచపీవీ టీకా (ఎచ్పీవీ వ్యాక్సిన్ ) ప్రాముఖ్యతను వివరించి, సకాలంలో టీకాలు తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అర్హులైన బాలికలకు అందరికీ ఎచ్పీవీ వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని తెలియజేశారుఈ సందర్భంగా డాక్టర్ తుకారాం రాథోడ్ యూపీ హెచ్ సి రామవరం నందు మొక్క నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ మొక్కలు నాటారుమన ఆరోగ్యం పర్యావరణ ఆరోగ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయి. పర్యావరణాన్ని కాపాడితేనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుంది.ఆరోగ్యకరమైన పర్యావరణం -- ఆరోగ్యకరమైన జీవితంరీడ్యూస్ , ర్యూస్ , రీసైకిల్-- ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం, భవిష్యత్తును కాపాడుదాంఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు పద్మ , శంకర్ , సుధాకర్ రాజు, శంకరమ్మ నర్సింగ్ ఆఫీసర్, శ్రీనివాసరావు కమ్యూనిటీ కోఆర్డినేటర్, రాజేశ్వరి ,దిలీప్, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలి..

**ప్రభుత్వానికి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ విజ్ఞప్తి**



**హైద్రాబాద్ జూన్ 8 :**50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వానికి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి విశ్వకర్మ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే విశ్వకర్మ సమస్యలపైన 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క విశ్వకర్మకు ప్రతినెల పదివేల రూ: పింఛన్ ఇవ్వాలని మరియు బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి చెయ్యాలని అలాగే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ యువతకు విశ్వకర్మ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేసి ఆర్థిక తోడ్పాటు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచ మురళీధర చారి,గౌరవ సలహాదారు కనపర్తి లక్ష్మణ్ చారి, బాలాపూర్ అధ్యక్షుడు సత్యనారాయణ ,నారోజు శివ కుమార్ చారి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి...

**తుమ్మల సుగుర్ సర్పంచ్ మిరియాల నవీన్ కుమార్**

**నాగర్ కర్నూల్ జూన్ 8 (స్కైన్యూస్)** ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారుల ఎంపికలు అక్రమానికి పాల్పడిన గ్రామ పంచాయతీ కార్యదర్శి పుష్పాల వెంకటేష్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తుమ్మల సుగుర్ సర్పంచ్ మిరియాల నవీన్ కుమార్ సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత లేని వారికి తప్పుడు పత్రాలను సృష్టించి నిధులను మంజూరు చేయడం ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేయడమేనని వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులు ఎంపిక చేయవలసి ఉండగా అక్రమంగా గ్రామానికి చెందిన అనంత జయప్రకాష్ కు సొంత భూమి లేదా పట్టా భూమి లేకపోయినప్పటికీ సర్వేనెంబర్ 209లో అనంత శ్రీకాంత్ కు చెందిన భూమిని చూపించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారని ఆరోపించారు. క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా రెవెన్యూ రికార్డులను తప్పుదోవ పట్టించి ఐదు లక్షల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని లబ్ధిదారులతో కుమ్మక్కై ఈ సంఘటనకు పాల్పడ్డారని వివరించారు. ఇలాంటి అక్రమాల వల్ల అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఉన్నత అధికారులతో విచారణ జరిపించి గ్రామ కార్యదర్శితో పై చర్యలు తీసుకోవడంతో పాటు లబ్ధిదారులపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇంటిని రద్దు చేయాలని కోరారు

# నిబంధనలు పాటించని బస్సులపై చర్యలు తీసుకోవాలి




**నాగర్ కర్నూల్ జూన్ 8 (స్కైన్యూస్)** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కాలం చెల్లిన బస్సులతో పాఠశాలలకు విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేటు పాఠశాలల బస్సులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శాంతన్ డిమాండ్ చేశారు సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డిటిఓ ఇమ్రాన్ కు వినతి పత్రం సమర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను గ్రామాల నుండి తరలించేందుకు ఏర్పాటు చేసిన బస్సులు ఫిట్నెస్ లేకపోవడం డ్రైవర్లకు కూడా లైసెన్సులు లేకపోవడం పర్మిషన్ లేని వాహనాలను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న డ్రైవర్లను విధులలోకి తీసుకొని విద్యార్థులను తరలించడం ద్వారా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారని బస్సులలో కూడా పరిశుభ్రత లేదని కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తున్నారని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ సంయుక్త కార్యదర్శి శివ నాయకులు విష్ణు జీవన్ శివ తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి: టీడీపీ



**నారాయణపేట జూన్ 8:( స్కై న్యూస్)** నల్గొండ జిల్లా హైదరాబాదు రోడ్డున ఉన్న తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరా మారావు విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను పట్టు కొని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.వారు విలేకరులతో మాటాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తి తో బడుగు బలహీన వర్గాల కోసం టీడీపీ పార్టీని స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాలను రాజ్యాధి కారంలో భాగస్వాములను చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇటువంటి నాయకుని విగ్రహానికి నిప్పు పెట్టడం చాలా దారుణం అన్నారు. దుండగులను పట్టుకుని ఇటువంటి పని చేయకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ ,దామరగిద్ద మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మొగులప్ప ,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఒండు మట్టి రవాణాను అడ్డుకోవాలి

**బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి**

**నాగర్ కర్నూల్ జూన్ 8( స్కై న్యూస్)** జిల్లాలోని పళ్ళు చెరువుల నుండి దళారులు అక్రమంగా ఒండు మట్టిని ఇసుక బట్టీలకు తరలించి విక్రయిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి డిమాండ్ చేశారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెలకపల్లి మండలం కార్వంగా గ్రామంలో చెరువు నుండి ఒండు మట్టిని తరలించి జిల్లా కేంద్రంలో ఇసుక బట్టీల కొరకు డంపింగ్ చేస్తున్నారని దీనివల్ల రైతులకు తీవ్రని నష్టం వాటిల్లుతుందని ఆరోపించారు. ఒండు మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# పేట కలెక్టరేట్ ప్రజావాణికి 26 ఫిర్యాదులు



**నారాయణపేట జూన్ 8: (స్కై న్యూస్)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యా దులను సత్వరమే పరిష్క రించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మంది రంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,లకు విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వర గా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించా రు.ఈ కార్యక్ర మంలో ,వివిధ శాఖల అధి కారులు పాల్గొ న్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137